


SHIVA SURYA TELUGU DAILY

# శివసూర్య

RNI APTEL : 2023/88704

తెలుగు దిన పత్రిక



**శివసూర్య**

**విలేకర్లు కావలెను**

కర్నూలు జిల్లా, నంద్యాల జిల్లాల నుండి విడుదలవుతున్న సంచలన సమాచార దినపత్రిక శివసూర్య తెలుగు దినపత్రికలో పని చేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్సీ ఇంచార్జ్‌లు & మండల విలేకర్లు కావలెను.

**ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.**

ఎడిటర్ : బి. శివరాముడు

9494741301, 9346185399.



కర్నూలు సంపుటి : 03, సంచిక : 320 ఛీఫ్ ఎడిటర్.. పేజిలు : 08, వెల రూ. 2రూ/ఆదివారం - 26 - జులై - 2026

Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa,


# రౌడీయిజం సహించేది లేదు

## శాంతిభద్రతల విషయంలో కఠినంగా ఉంటాం

### వైసీపీపై నిప్పులు.. అధికారులకు క్లాస్.. ఆలూరులో చంద్రబాబు ఫైర్





- సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తి
- పలు శాఖల అధికారులను నిలదీసి, పనితీరు మార్చుకోవాలని గట్టిగా హెచ్చరించిన వైనం
- కర్నూలు జిల్లా ఆలూరులో సంజీవని కార్యక్రమం
- అధికారుల పనితీరుపై
- బాబాయ్ హత్య కేసును ప్రస్తావిస్తూ వైసీపీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు

కర్నూలు: ముఖ్యమంత్రి చంద్రబాబు తన పాలనలో నిర్లక్ష్యానికి, అలసత్వానికి చోటు లేదని గట్టిగా హెచ్చరించారు. కర్నూలు జిల్లా ఆలూరులో సంజీవని కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ.. వైసీపీపై తీవ్ర స్థాయిలో విమర్శలు మిగతా 2 లో



## గుంతకల్లు - బళ్లారి రైల్వే లైన్లకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్

### మోదీకి చంద్రబాబు ధన్యవాదాలు

- గుంతకల్లు - బళ్లారి మధ్య 3వ, 4వ రైల్వే లైన్ల నిర్మాణానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం
- రాయలసీమ, ఉత్తర కర్ణాటక, గోవా రాష్ట్రాల మధ్య పెరగనున్న రవాణా అనుసంధానం
- లక్షలాది మందికి ప్రయోజనం కలుగుతుందన్న చంద్రబాబు

## విద్యార్థి నేత నుంచి కేంద్ర మంత్రిగా.. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై స్పందించిన కిషన్ రెడ్డి



- కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా
- విద్యార్థి ఉద్యమాల నుంచి అంకితభావంతో ప్రజా సేవకు వచ్చారన్న కిషన్ రెడ్డి



## విద్యార్థుల ఐక్యతను చూసి గర్విస్తున్నాను

- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై స్పందించిన లోక్‌సభలో ప్రతిపక్ష నేత
- ప్రతి విద్యార్థికి, యువకుడికి అభినందనలు తెలిపిన రాహుల్
- ప్రధాన డిమాండ్లు ఇంకా నెరవేరలేదన్న కాంగ్రెస్ అగ్రనేత
- మోదీ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ మిగతా 2 లో

## రాహుల్ పోరాటం, విద్యార్థుల ఐక్యత వల్ల కేంద్రం దిగివచ్చింది

### కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

- అప్రజాస్వామిక విధానాలపై సాధించిన గొప్ప గెలుపన్న పొన్నం
- కేంద్రంపై ఉన్న వ్యతిరేకతకు ఇది నిదర్శనమని వ్యాఖ్య



హైదరాబాద్: కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థులు, ఉద్యమకారుల విజయమని తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి మిగతా 2 లో

## ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ 'బంగారు' అవకాశం

చిగురుగుంట-బి.సానత్తం గనుల్లో 12,500 కిలోల బంగారం ఉన్నట్లు అంచనా



- ఏపీ తలుపుతట్టిన మరో 'బంగారు' అవకాశం..
- చంద్రబాబు సొంత జిల్లాలో భారీ పసిడి నిక్షేపాలు!
- ఈ-వేలంలో పాల్గొనడానికి ఏపీ ఖనిజాభివృద్ధి సంస్థ సన్నాహాలు
- వేలం లేకుండానే గనుల్ని కేటాయించాలని కేంద్రాన్ని కోరేందుకు ప్రభుత్వం కసరత్తు



## మోదీ ప్రభుత్వ అహంకారం ఓడింది

- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా.. ఘాటుగా స్పందించిన మల్లికార్జున ఖర్గే
- విద్యార్థుల గొంతుక ప్రభుత్వ గర్వాన్ని దించిందని వ్యాఖ్య
- ఇది యువత విజయం, మోదీ మొండితనం ఓటమన్న ఖర్గే
- ప్రియాంక గాంధీ రియాక్షన్ వైరల్



## దిగొచ్చిన ధర్మేంద్ర ప్రధాన్...

### కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా

- నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ తప్పుకొంటున్నట్లు ప్రకటన
- గత కొన్నిరోజుల పరిణామాలు బాధించాయని వ్యాఖ్య
- వ్యక్తిగత ప్రతిష్ఠకు పోవడం లేదని వెల్లడి
- యువత ఆకాంక్షలను గౌరవిస్తున్నట్లు లేఖలో పేర్కొన్న వైనం
- మోదీకి రాజీనామా పత్రాన్ని పంపిన ప్రధాన్

ఢిల్లీ: దేశవ్యాప్తంగా నీట్ పేపర్ లీక్, పరీక్షల అక్రమాలపై



## పదవులు శాశ్వతం కాదని, ప్రజా విశ్వాసమే ముఖ్యం

- ఇది బీజేపీ 'దేశమే ముందు' అనే సిద్ధాంతానికి నిదర్శనం
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై బండి సంజయ్.. 'దేశమే ముందు' అని ప్రశంస
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను ప్రశంసించిన బండి సంజయ్

## ఇది యువత సాధించిన విజయం

### ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై ప్రియాంక గాంధీ




- నీట్-యూజీ వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా
- ఇది యువత సాధించిన విజయమని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ హర్షం
- యువత గొంతును ఎప్పటికీ ఎవరూ అణచివేయలేరని ప్రియాంక వ్యాఖ్య

# తాత్కాలిక ఉపశమనం కాదు, శాశ్వత పరిష్కారం కావాలి

### పొగాకు రైతుల సమస్యలపై రంగంలోకి దిగిన కేంద్ర ప్రభుత్వం

- పొగాకు సంక్షోభంపై కేంద్రం దృష్టి.. శాశ్వత పరిష్కారానికి సీఎం చంద్రబాబు పట్టు
- రైతులను ఆదుకునేందుకు కేంద్ర బృందం మూడు ప్రతిపాదనలు
- బయ్యర్లతో కేంద్ర మంత్రి పెమ్మసాని చర్చలు.. సోమవారం మరోసారి సమావేశం



అమరావతి: రాష్ట్రంలోని పొగాకు రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు జరిపిన నిరంతర సంప్రదింపుల ఫలితంగా కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ ఉన్నతస్థాయి బృందాన్ని రాష్ట్రానికి పంపింది. మిగతా 2 లో

# డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు కఠిన నిబంధనలు తీసుకురావాలి

- డ్రగ్స్‌పై విద్యా సంస్థలకు బాధ్యత అప్పగించాలి
- రెండు లేదా మూడు నెలలకోసారి ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై సమీక్ష
- స్మార్ట్ సిగ్నలింగ్ విధానంపై సమగ్రంగా అధ్యయనం
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: రాష్ట్రంలో ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా ఒక బ్యూరోను ఏర్పాటు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రవాణా వ్యవస్థను సమగ్రంగా అధ్యయనం చేసి ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసే ఈ బ్యూరోకు సంస్థాగత నిర్మాణం ఉండాలని సూచించారు. మిగతా 2 లో

## హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం..
# క్షమాపణ చెప్పాల్సిందేనని ఆదేశం

హైదరాబాద్: హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వ్యవహారశైలిపై తెలంగాణ హైకోర్టు మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒకే వివాదంపై మూడుసార్లు కోర్టు ధిక్కరణ పిటిషన్లు దాఖలైనప్పటికీ, ఆయన వైఖరిలో మార్పు రాకపోవడాన్ని ఉన్నత న్యాయస్థానం తీవ్రంగా మందలించింది. కనీసం క్షమాపణ కూడా కోరకుండా ఆయన దాఖలు చేసిన అఫిడవిట్ అహంకారపూరిత ధోరణికి నిదర్శనమని జస్టిస్ జూకంటి అనిల్ కుమార్ వ్యాఖ్యానించారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా లోతుకుంట పరిధిలోని 40 ఎకరాల భూమిలో జులై 17న హైడ్రా అధికారులు చేపట్టిన కూల్చివేతలపై శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై శుక్రవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం ఘాటు వ్యాఖ్యలు చేసింది. కమిషనర్ వెంటనే క్షమాపణ చెప్పాలని, వివాదాస్పద భూమి విషయంలో మళ్లీ జోక్యం చేసుకోబోమని స్పష్టమైన హామీ ఇవ్వాలని ఆదేశించింది. ఇలాంటి అధికారుల విషయంలో కఠినంగా వ్యవహరించకపోతే, చట్టం ముందు అందరూ సమానమే అనే ప్రాథమిక సూత్రం దెబ్బతింటుందని కోర్టు పేర్కొంది. కేసులో ప్రతివాది కాకపోయినప్పటికీ, సదరు అధికారి తనకు సర్వాధికారాలు ఉన్నట్లుగా వ్యవహరిస్తున్నారని, హైకోర్టు చరిత్రలోనే ఇటువంటి ప్రవర్తన చూడలేదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. అడ్వొకేట్ జనరల్ అభ్యర్థన మేరకు ప్రస్తుతం సంయమనం పాటిస్తున్నామని, లేనిపక్షంలో కస్టడీకి ఆదేశించేవారమని హెచ్చరించారు. కేవలం ఒక జీవో ద్వారా ఏర్పాటైన హైడ్రాకు ఇన్ని అధికారాలు ఎక్కడివని, ఎంపిక చేసిన స్థలాలనే ఎందుకు లక్ష్యంగా చేసుకుంటున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కేసు తదుపరి విచారణను జులై 27కు వాయిదా వేస్తున్నట్లు కోర్టు ప్రకటించింది. కమిషనర్ నూతన అఫిడవిట్ దాఖలు చేసిన అనంతరం, అవసరమైతే సైన్యాన్ని రంగంలోకి దింపడంపై గతంలో ఇచ్చిన ఆదేశాలను పరిశీలిస్తామని న్యాయస్థానం స్పష్టం చేసింది.

# ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ 'బంగారు' అవకాశం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ 'బంగారు' అవకాశం తలుపుతట్టింది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఖనిజ సంపద వెలికితీతపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇటీవల కర్నూలు జిల్లా జొన్నగిరిలో బంగారు గనుల తవ్వకాలు ప్రారంభమైన నేపథ్యంలో, ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత జిల్లా అయిన చిత్తూరులో భారీ బంగారు నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ గనులను దక్కించుకుని, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ (ఏపీఎండీసీ) ద్వారానే బంగారం వెలికితీయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. చిత్తూరు జిల్లా గుడిపల్లి మండలం చిగురుగుంట-బి.సానత్తం ప్రాంతంలోని గనుల్లో సుమారు 22 లక్షల టన్నుల బంగారు ఖనిజం ఉన్నట్లు అంచనా. నిపుణుల లెక్కల ప్రకారం.. ఒక టన్ను ఖనిజాన్ని శుద్ధి చేస్తే 5.64 గ్రాముల బంగారం లభించే అవకాశం ఉంది. ఈ లెక్కన మొత్తం ఖనిజం నుంచి ఏకంగా 12,500 కిలోల (12.5 టన్నుల) బంగారం వెలికితీయవచ్చని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఈ గనులను ఏపీఎండీసీకే దక్కేలా చూడాలని కీలక ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఏపీఎండీసీ ఈ గనుల కోసం నిర్వహించే ఈ-వేలంలో పాల్గొనడానికి సిద్ధమవుతోంది. ఇందుకోసం రూ.37 కోట్ల బ్యాంకు గ్యారెంటీని కూడా సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. జులై నెలాఖరులోగా బిడ్లు దాఖలు చేసేందుకు అవకాశం ఉంది. మరోవైపు వేలం ప్రక్రియ లేకుండానే ఈ గనులను నేరుగా ఏపీఎండీసీకి కేటాయించాలని కేంద్రాన్ని కోరేందుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇటీవల తెలంగాణలోని సింగరేణికి రెండు బొగ్గు గనులను, ఒడిశాలో బాక్సైట్ లీజును కేంద్రం వేలం లేకుండానే కేటాయించింది. ఇదే పద్ధతిలో తమకు కూడా చిగురుగుంట గనులతో పాటు రామగిరి, రొద్దం, జవకుల గనులను కేటాయించాలని ఏపీ ప్రభుత్వం కేంద్రాన్ని అభ్యర్థించనుంది. గతంలో ఈ ప్రాంతంలో తవ్వకాలు జరిగినా, పెరిగిన రవాణా ఖర్చులు, అప్పట్లో బంగారం ధరలు తక్కువగా ఉండటంతో 2000 సంవత్సరంలో గనులను మూసివేశారు. 2018లో జరిగిన వేలంలో ఎన్ఎండీసీ గనులను దక్కించుకున్నప్పటికీ, న్యాయపరమైన చిక్కులతో ముందుకు సాగలేకపోయింది. చివరికి ఎన్ఎండీసీ వెనక్కి తగ్గడంతో ఇప్పుడు ఈ గనులను దక్కించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వానికి మార్గం సుగమమైంది. వేలంలో గనులు దక్కితే, మరో సంస్థతో కలిసి తవ్వకాలు చేపట్టే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

## తిరుమలకు పోటెత్తిన భక్తులు...
# శ్రీవారి సర్వదర్శనానికి 24 గంటల సమయం

తిరుపతి: తిరుమల కొండపై భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. వారాంతం కావడంతో... శ్రీవారి దర్శనం కోసం భక్తులు భారీ సంఖ్యలో తరలిరాగా, వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయాయి. క్యూలైన్లు శిలాతోరణం వరకు విస్తరించాయి. టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి సుమారు 20 నుంచి 24 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు తెలిపారు. శుక్రవారం (జులై 24) ఒక్కరోజే 78,721 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 4.98 కోట్లుగా నమోదైంది. శ్రీవారికి 38,018 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. టీటీడీ లడ్డూ విక్రయ కేంద్రాల ద్వారా 4.37 లక్షల లడ్డూలను భక్తులు అందుకున్నారు. అదేవిధంగా, అన్నప్రసాద కేంద్రాల్లో 2.87 లక్షల మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కొండపై ఉన్న వైద్య కేంద్రాల్లో 3,682 మందికి వైద్య సేవలు అందించారు. నేడు ఆదివారం కావడంతో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో తిరుమల యాత్రకు వచ్చే భక్తులు ఈ రద్దీని దృష్టిలో ఉంచుకుని తమ ప్రయాణాన్ని ప్రణాళిక చేసుకోవాలని సూచిస్తున్నారు.

# మోదీ ప్రభుత్వ అహంకారం ఓడింది

ఢిల్లీ: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్-యూజీ ప్రశ్నాపత్రం లీకేజీ వివాదంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. విద్యార్థుల నుంచి వెల్లువెత్తిన తీవ్ర నిరసనలు, విపక్షాల ఒత్తిడి నడుమ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన పదవికి రాజీనామా చేశారు. ఈ పరిణామంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రముఖ నటి ప్రియాంక చోప్రా సహా పలువురు ప్రముఖులు స్పందించారు. దేశంలోని విద్యార్థుల గొంతుక ఎట్టకేలకు అహంకారపూరిత ప్రభుత్వ గడపను తాకిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యానించారు. విద్యావ్యవస్థ ప్రక్షాళనను కోరుతూ దేశవ్యాప్తంగా వీధుల్లోకి వచ్చి గళమెత్తిన లక్షలాది మంది యువత సాధించిన విజయమిదని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. "ఇది సత్యానికి లభించిన విజయం. ప్రధాని మోదీ మొండివైఖరికి దక్కిన ఓటమి. అవినీతిమయమైన ఈ ప్రభుత్వం కారణంగా నష్టపోయిన కుటుంబాలందరిదీ ఈ విజయం" అని ఖర్గే అభివర్ణించారు. విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణ కోసం పోరాటాన్ని సంసద్ నుంచి వీధుల వరకు ఏకతాటిపై నిలిచి పోరాడిన ప్రతిపక్షాల ఐక్యతే ఈ విజయానికి కారణమని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ యువతరానికి క్షమాపణ చెప్పాలని ఖర్గే డిమాండ్ చేశారు. నిరసనలు తెలుపుతున్న విద్యార్థులపై లాఠీఛార్జ్ చేసి, దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

స్పందించిన ప్రియాంక చోప్రా

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై నటి ప్రియాంక చోప్రా సామాజిక మాధ్యమాల వేదికగా స్పందించారు. విద్యార్థుల పోరాటాన్ని ప్రస్తావిస్తూ, "తమ భవిష్యత్ కోసం ధైర్యంగా నిలబడి నిరసన తెలిపిన యువతకు, ప్రజాస్వామ్యానికి ఇది దక్కిన ప్రేమ విజయం" అని ఆమె పేర్కొన్నారు. ఈ పోస్ట్ క్షణాల్లో వైరల్ కాగా, దీనిపై ప్రియాంక చోప్రా స్పందిస్తూ 'నమస్కారం', 'లవ్' ఎమోజీలను జత చేసి తన మద్దతును చాటారు.

# గుంతకల్లు - బళ్లారి రైల్వే లైన్లకు
# కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్
## మోదీకి చంద్రబాబు ధన్యవాదాలు

అమరావతి: గుంతకల్లు – బళ్లారి మధ్య 3వ, 4వ రైల్వే లైన్ల నిర్మాణానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలపడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, ముఖ్యంగా రాయలసీమ ప్రాంత మౌలిక సదుపాయాల కల్పనకు ఈ నిర్ణయం ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆకాంక్షించారు. ఈ ప్రాజెక్టును ఆమోదించినందుకు ప్రధాని మోదీ, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నూతన రైల్వే మార్గాల వల్ల తూర్పు, పశ్చిమ రైల్వే కారిడార్ మరింత బలోపేతం కావడంతో పాటు... రాయలసీమ, ఉత్తర కర్ణాటక, గోవా రాష్ట్రాల మధ్య రవాణా అనుసంధానం గణనీయంగా మెరుగుపడుతుంది. ప్రయాణికుల ప్రయాణ సమయం తగ్గడంతో పాటు సరకు రవాణా వేగవంతమై, ప్రస్తుతం ఉన్న మార్గాలపై రద్దీ తగ్గుతుంది. మొత్తం రూ.1,264 కోట్ల భారీ వ్యయంతో చేపడుతున్న ఈ ప్రాజెక్టులో దాదాపు రూ.600 కోట్లు కేవలం ఆంధ్రప్రదేశ్ పరిధిలోనే ఖర్చు కానున్నాయి. ఈ రైలు మార్గాల ద్వారా పరిశ్రమలకు ఊతం లభించడమే కాకుండా కృష్ణపట్నం, రామాయపట్నం పోర్టులకు మెరుగైన కనెక్టివిటీ లభిస్తుంది. దీనివల్ల కొత్త ఆర్థిక అవకాశాలు సృష్టింపబడి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లోని లక్షలాది మంది ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. రాష్ట్ర వేగవంతమైన అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిరంతర సహకారానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థుల ఐక్యతను చూసి గర్విస్తున్నాను

ఢిల్లీ: కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. దేశంలో విద్యా వ్యవస్థను తిరిగి సరైన మార్గంలో పెట్టేందుకు ఈ పరిణామం ఒక పెద్ద అడుగు అని అభివర్ణించారు. వీధుల్లోకి వచ్చి ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, తమ భవిష్యత్తును కాపాడుకునేందుకు పోరాడిన ప్రతి విద్యార్థికి, యువకుడికి హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నానని సోషల్ మీడియా వేదికగా సందేశాన్ని విడుదల చేశారు. విద్యార్థుల ఐక్యతను చూసి గర్విస్తున్నానని రాహుల్ వ్యాఖ్యానించారు. మంత్రి పదవి నుంచి ధర్మేంద్ర ప్రధాన్ తప్పుకొన్నప్పటికీ, తమ ప్రధాన డిమాండ్లు ఇంకా నెరవేరలేదని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. విద్యార్థులు, దేశ భవిష్యత్తును గౌరవిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన హింసకు, లాఠీఛార్జీలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనే రెండు ముఖ్యమైన డిమాండ్లు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయని గుర్తుచేశారు. బాధ్యులైన ప్రతీ ఒక్కరినీ చట్టం ముందు నిలబెట్టాల్సిందేనని ఉద్ఘాటించారు. ఈ ప్రభుత్వం చేతిలో అణచివేతకు గురైన రైతులు, కూలీలు, పేదలు, ఇతర వర్గాల ప్రజలందరూ తమ ఆత్మగౌరవం కోసం రాజ్యాంగబద్ధంగా నిలబడాల్సిన సమయం వచ్చిందని రాహుల్ పిలుపునిచ్చారు. అణచివేతకు భయపడకుండా ధైర్యంగా నిలబడటంలోనే అసలైన నిరసన బలం ఉందన్నారు. ఈ ప్రభుత్వాన్ని సాగనంపే సమయం ఆసన్నమైందని వ్యాఖ్యానించిన రాహుల్ గాంధీ, "ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు" అని పేర్కొన్నారు.

## తాత్కాలిక ఉపశమనం కాదు,
# శాశ్వత పరిష్కారం కావాలి

మొదటి పేజి తరువాయి

శనివారం కర్నూలు జిల్లా పర్యటనకు బయలుదేరే ముందు ముఖ్యమంత్రి చంద్రబాబుతో కేంద్ర వాణిజ్య శాఖ అదనపు కార్యదర్శి నితిన్ కుమార్ యాదవ్, డైరెక్టర్ మౌనికా గౌర్ భేటీ అయ్యారు. ఈ కీలక సమావేశంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డీబీవీ స్వామి, వ్యవసాయ, మార్క్‌ఫెడ్ ఉన్నతాధికారులు, టొబాకో బోర్డు ప్రతినిధులు పాల్గొన్నారు. పొగాకు రైతులను ఆదుకునేందుకు రూపొందించిన మూడు కీలక ప్రతిపాదనలపై కేంద్ర బృందం సీఎంతో చర్చించింది. వడ్డీ లేని వర్కింగ్ క్యాపిటల్ రుణాలు, ప్రోత్సాహకాలు, ధర లోటు భర్తీ వంటి అంశాలు ఈ ప్రతిపాదనల్లో ఉన్నాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, ఏ నిర్ణయం తీసుకున్నా రైతుల ప్రయోజనాలకే పెద్దపీట వేయాలని స్పష్టం చేశారు. ఏటా ఇదే సమస్య పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం కనుగొనాలని సూచించారు. "తాత్కాలిక ఉపశమన చర్యలతో సరిపెట్టకుండా, స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక వ్యూహాలతో ఒక సమగ్ర విధానాన్ని రూపొందించాలి. రైతులు, బయ్యర్లు, టొబాకో బోర్డు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. అందరి సమష్టి బాధ్యతతోనే ఇది సాధ్యం" అని ఆయన అభిప్రాయపడ్డారు. పంటను నిల్వ ఉంచుకుని ధరలు స్థిరపడ్డాక అమ్ముకునే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. చర్చలను ముందుకు తీసుకెళ్లి, పరిష్కారం కనుగొనాలని కేంద్ర మంత్రి పెమ్మసానికి సూచించారు.సీఎం సూచనల మేరకు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, కేంద్ర ప్రభుత్వ అధికారులతో కలిసి పొగాకు బయ్యర్లతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని, బయ్యర్లు కూడా సహకరించాలని కోరారు. తదుపరి చర్చల కోసం సోమవారం మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు. ఈ భేటీలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొని రైతుల కష్టాలను కేంద్ర ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు.

## దిగొచ్చిన ధర్మేంద్ర ప్రధాన్...
# కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా

ఢిల్లీ: దేశవ్యాప్తంగా నీట్ పేపర్ లీక్, పరీక్షల అక్రమాలపై కొనసాగుతున్న ఆందోళనల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను ప్రధాని నరేంద్ర మోదీకి సమర్పించిన ఆయన.. దేశ యువత ఆకాంక్షలను గౌరవిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. రాజీనామా లేఖలో ధర్మేంద్ర ప్రధాన్ స్పందిస్తూ.. నాలుగు దశాబ్దాలుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యా సంస్కరణల కోసం పనిచేస్తున్నానని పేర్కొన్నారు. నీట్-యూజీ పరీక్షలో అక్రమాలు వెలుగులోకి రాగానే కేంద్ర ప్రభుత్వం వెంటనే సీబీఐ దర్యాప్తునకు ఆదేశించిందని, పరీక్షను రద్దు చేసి రీ-ఎగ్జామ్ నిర్వహించిందని గుర్తు చేశారు. వచ్చే ఏడాది నుంచి కంప్యూటర్ ఆధారిత విధానంలో పరీక్ష నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. 20 లక్షల మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేశాయని ప్రధాన్ చెప్పారు. పరీక్షా మాఫియా వల్ల ఒక్క ప్రతిభావంతుడికీ అన్యాయం జరగకూడదన్న ఉద్దేశంతో మొదటి రోజు నుంచే తాను బాధ్యత తీసుకున్నానని తెలిపారు. అయితే రీ-ఎగ్జామ్ ఫలితాల సమయంలో కొందరు బాధ్యతాయుత స్థానాల్లో ఉన్న వ్యక్తులు విద్యార్థులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం తనను తీవ్రంగా కలిచివేసిందని పేర్కొన్నారు. గత పది రోజులుగా జరిగిన పరిణామాలు తనను తీవ్రంగా బాధించాయని, ఇది వ్యక్తిగత ప్రతిష్ఠకు సంబంధించిన విషయం కాదని ప్రధాన్ స్పష్టం చేశారు. జంతర్‌మంతర్‌తో పాటు దేశవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, దేశ వ్యతిరేక శక్తులు ఈ అంశాన్ని ఉపయోగించుకోకుండా ఉండేందుకు, విద్యార్థుల భవిష్యత్తు న్యాయపరమైన చిక్కుల్లో పడకుండా కాపాడేందుకు, వారు చదువుపై దృష్టి పెట్టేలా చేయడానికే తాను రాజీనామా చేసినట్లు వెల్లడించారు. ప్రధాని మోదీ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపిన ఆయన, ప్రజాసేవను ఇకముందు కూడా కొనసాగిస్తానని పేర్కొన్నారు. కొందరు నిరుద్యోగులను ఉద్దేశించి సీజేఐ చేసిన వ్యాఖ్యలతో పుట్టిన 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ).. నీట్ పేపర్ లీక్, విద్యావ్యవస్థలో అవకతవకలపై 2026 జూన్ నుంచి ఉద్యమం మొదలుపెట్టింది. సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ 26 రోజుల నిరాహార దీక్షతో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసింది. ఢిల్లీలోని జంతర్‌మంత్ వేదికగా సాగిన ఈ పోరు అనతి కాలంలో అనూహ్య ఆదరణను సొంతం చేసుకుంది. జులై 20న పార్లమెంట్ ముట్టడి లక్ష్యంగా తలపెట్టిన 'చలో సంసద్' కార్యక్రమంతో ఉద్యమం మరో స్థాయికి చేరింది. పోలీసుల లాఠీఛార్జి, వాంగ్‌చుక్‌ను బలవంతంగా ఆసుపత్రికి తరలించడం వంటి పరిణామాలతో దేశవ్యాప్తంగా యువత, ప్రముఖులు తమ గొంతుకను వినిపించారు. దీంతో దిగొచ్చిన కేంద్రం విద్యార్థులతో చర్చలు ప్రారంభించింది. స్వయంగా ప్రధాని ఉద్యమాన్ని చల్లార్చేందుకు ప్రకటనలు చేశారు. నీట్ పేపర్ లీక్‌కు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పేపర్ లీక్ కేసులను వేగంగా విచారించేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అలాగే సంబంధిత చట్టాలను సైతం కఠినతరం చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో విద్యార్థులతో శుక్రవారం రెండు దఫాలు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ముందు మూడు ప్రధాన డిమాండ్లను ఉంచారు. వాటిలో నీట్ పేపర్ లీక్ వల్ల చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం, నిరసన చేపట్టిన విద్యార్థులపై చట్టపరమైన చర్యలు తీసుకోబోమని హామీ వంటి వాటికి కేంద్రం సానుకూలంగా స్పందించింది. దీంతో వాంగ్‌చుక్ సైతం తన దీక్షను విరమించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విషయంలో మాత్రం సంశయించింది. కానీ, విద్యార్థులు ఆ విషయంలో వెనక్కి తగ్గేది లేదని తేల్చి చెప్పడంతో మంత్రి రాజీనామా చేయక తప్పలేదు.

# పదవులు శాశ్వతం కాదని, ప్రజా విశ్వాసమే ముఖ్యం

హైదరాబాద్: కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేసిన నేపథ్యంలో, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సామాజిక మాధ్యమ వేదికగా స్పందించారు. ఇది బీజేపీ అనుసరించే "దేశం మొదట, పార్టీ తర్వాత, వ్యక్తిగతం ఆఖరు" అనే మూల సిద్ధాంతానికి నిదర్శనమని ఆయన శనివారం పేర్కొన్నారు. పదవులు శాశ్వతం కాదని, ప్రజల విశ్వాసమే అత్యంత కీలకమని బండి సంజయ్ అభిప్రాయపడ్డారు. విద్యార్థి ఉద్యమ నేత స్థాయి నుంచి కేంద్ర మంత్రిగా కీలక బాధ్యతల వరకు ధర్మేంద్ర ప్రధాన్ దశాబ్దాలుగా దేశానికి అందించిన సేవలను కొనియాడుతూ, ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రజాస్వామ్యం అంటే ప్రజల గొంతుకను వినడం, వారి అభిప్రాయాలను గౌరవించడమేనని బండి సంజయ్ వివరించారు. క్లిష్ట సమయాల్లో బాధ్యతను స్వీకరించే ధైర్యం ప్రదర్శించడమే నిజమైన నాయకత్వ లక్షణమని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో ఎదురైన అవకతవకలపై విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో, ప్రజాభిప్రాయానికి విలువనిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ఆయన నైతిక విలువలకు నిదర్శనమని కొనియాడారు. నీట్-యూజీ సహా పలు పరీక్షల్లో ప్రశ్నాపత్రాల లీకేజీ ఆరోపణలపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)తో పాటు విద్యార్థులు దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తున్న విషయం విదితమే. ఈ పరిణామాల మధ్యే ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన రాజీనామా లేఖను సమర్పించారు. కాగా, ఇది ప్రజాస్వామ్య పోరాట ఫలితమని, యువత ఉద్యమానికి లభించిన విజయమని ప్రతిపక్ష నేతలు అభివర్ణిస్తున్నారు.

## డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు
# కఠిన నిబంధనలు తీసుకురావాలి

ఎంసీఆర్ హెచ్ఆర్డీలోని బోధి పెవిలియన్‌లో ఈ అంశంపై ఆయన ఉన్నతాధికారులతో సమీక్షించారు. రాష్ట్రంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణతో పాటు మాదక ద్రవ్యాల నిరోధం, భద్రత కమిటీల ఏర్పాటుపై ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ప్రతి రెండు లేదా మూడు నెలలకోసారి ట్రాఫిక్ క్రమబద్ధికరణకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించాలని చెప్పారు. ట్రాఫిక్ వ్యవస్థలో నిబంధనలకన్నా క్రమబద్ధికరణపై ఎక్కువగా దృష్టి సారించాలని, వాతావరణంలో వచ్చే మార్పులు, కార్యాలయాల పనివేళలు, రద్దీ సమయాలు, స్థానిక సంస్కృతిని దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. కొత్తగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడానికి ముందే ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అవసరమైన అధ్యయనం జరగాలని చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రమాదాలు జరగకుండా నియంత్రణ చర్యలు పటిష్టం చేయాలని, ఓఆర్ఆర్‌పై ఇష్టానుసారం వాహనాలు నిలపకుండా నిరంతర పర్యవేక్షణ జరగాలని ఆదేశించారు.

### హైదరాబాద్‌లో స్మార్ట్ సిగ్నలింగ్!

హైదరాబాద్ నగరంలో స్మార్ట్ సిగ్నలింగ్ విధానంపై సమగ్రంగా అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. సిగ్నల్ ఫ్రీ వ్యవస్థను తీసుకురావడానికి అవసరమైన చోట్ల అండర్‌పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్‌లను నిర్మించాలని, సాధ్యమైనంత వరకు సిగ్నళ్ల వద్ద ట్రాఫిక్ నిలిచిపోకుండా వాహనాల రాకపోకలు నిరంతరాయంగా కొనసాగేలా చూడాలని సూచించారు.

### డ్రగ్స్‌పై విద్యా సంస్థలకు బాధ్యత అప్పగించాలి

'డ్రగ్స్ నిరోధంపై ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు కఠిన నిబంధనలు తీసుకురావాలి. విద్యా సంస్థల్లో డ్రగ్స్ నియంత్రణకు సంబంధించి సంస్థల యాజమాన్యాలను బాధ్యుల్ని చేయాలి. క్యాంపస్ లోపల డ్రగ్స్‌కు సంబంధించి ఏ ఘటనకైనా యాజమాన్యాలనే బాధ్యుల్ని చేయాలి. క్యాంపస్ బయట జరిగే కార్యకలాపాలు గుర్తించి సమాచారాన్ని అందించే వ్యవస్థను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలి. విద్యాసంస్థలకు అధికారంతో పాటు బాధ్యతను అప్పగించాలి. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులను గుర్తించేందుకు యాజమాన్యాలు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసుకునేలా చూడాలి..'అని సీఎం చెప్పారు.

### సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబర్

'డ్రగ్స్‌కు సంబంధించి సమాచారం అందించేందుకు విద్యాసంస్థల ఆవరణలో టోల్ ఫ్రీ నంబర్, ప్రత్యేక క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలి. డ్రగ్స్‌ను గుర్తించడం, మాని?పంచడం, శిక్షించడం అన్న మూడు దశలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలి. డ్రగ్స్ స్వీకరించి పట్టుబడితే డీ అడిక్షన్ సెంటర్‌కు తరలించాలి. తరచూ పట్టుబడితే కఠినంగా శిక్షించే అంశాన్ని పరిశీలించండి. డ్రగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరించేందుకు అవసరమైతే చట్టాన్ని రూపొందించే అంశంపై అధ్యయనం చేయండి..'అని ముఖ్యమంత్రి ఆదేశించారు. సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు పి.సుదర్శన్‌రెడ్డి, కె.రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రాహుల్ పోరాటం, విద్యార్థుల ఐక్యత వల్ల
# కేంద్రం దిగివచ్చింది: పొన్నం ప్రభాకర్

హైదరాబాద్: కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థులు, ఉద్యమకారుల విజయమని తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇది అప్రజాస్వామిక విధానాలపై సాధించిన గొప్ప గెలుపని ఆయన అభివర్ణించారు. రాహుల్ గాంధీ పోరాటం, దేశవ్యాప్తంగా విద్యార్థులు చూపిన ఐక్యత వల్ల కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దనే బలమైన గుణపాఠం కేంద్రానికి దక్కిందని స్పష్టం చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ పతనానికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామానే మొదటి మెట్టు అని పొన్నం ప్రభాకర్ విమర్శించారు. విద్యార్థుల నిరసనలను అణచివేసేందుకు విద్యుత్ సరఫరా నిలిపివేసి, మెట్రో సేవలు బంద్ చేసి, లాఠీ ఛార్జీలు జరిపినా వెరవకుండా వేలాది మంది విద్యార్థులు ధర్నాలో పాల్గొనడం కేంద్రంపై ఉన్న తీవ్ర వ్యతిరేకతకు నిదర్శనమని అన్నారు. ఉద్యమించి విజయం సాధించిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులోనూ ప్రజావ్యతిరేక విధానాలపై ఇదే రీతిలో ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

## రౌడీయిజం సహించేది లేదని,
## శాంతిభద్రతల విషయంలో కఠినంగా ఉంటాం

కర్నూలు: ముఖ్యమంత్రి చంద్రబాబు తన పాలనలో నిర్లక్ష్యానికి, అలసత్వానికి చోటు లేదని గట్టిగా హెచ్చరించారు. కర్నూలు జిల్లా ఆలూరులో సంజీవని కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ.. వైసీపీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించడంతో పాటు, ప్రభుత్వ అధికారుల పనితీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రజాధనం వృథా అయినా, ప్రజలకు సేవలు అందడంలో జాప్యం జరిగినా సహించేది లేదని స్పష్టం చేశారు.

ప్రతిపక్షంపై తీవ్ర విమర్శలు

గత ఐదేళ్ల పాలనలో రాయలసీమకు చేసిందేమీ లేదని, తాము రెండేళ్లలోనే ఇరిగేషన్‌పై రూ.12 వేల కోట్లు ఖర్చు చేస్తే, వారు ఐదేళ్లలో రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని చంద్రబాబు ఆరోపించారు. "బాబాయిని గొడ్డలితో లేపేసి, ఆ కేసును మా మీదకు నెట్టి సానుభూతితో ఓట్లు సంపాదించుకోవాలని చూశారు. ఇకపై అలాంటి నీచ రాజకీయాలు సాగవు. రౌడీయిజం చేసే వారిని, ఆడబిడ్డల జోలికి వచ్చేవారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. శాంతిభద్రతల పరిరక్షణకు మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది" అని చంద్రబాబు ఘాటుగా హెచ్చరించారు. గతంలో రాయలసీమలో ఫ్యాక్షన్ గొడవలు ఉండేవని, తమ పాలనలో శాంతిని నెలకొల్పామని గుర్తుచేశారు.

అధికారుల పనితీరుపై అసహనం

అనంతరం, నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాలు, సేవల అమలుపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. 42 రకాల సేవలపై తన వద్ద ఉన్న డేటాను ప్రస్తావిస్తూ, పలువురు అధికారుల పనితీరుపై బహిరంగంగానే అసంతృప్తి వెళ్లగక్కారు. అన్న క్యాంటీన్ నిర్వహణ, తాగునీటి సరఫరా, రోడ్లపై గుంతలు, రీసర్వే, మధ్యాహ్న భోజనం, సాంఘిక సంక్షేమ హాస్టళ్ల నిర్వహణ వంటి అంశాల్లో ఆలూరు నియోజకవర్గం వెనుకబడి ఉందని గణాంకాలతో సహా వివరించారు. తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యంపై సంబంధిత అధికారిని నిలదీసిన సీఎం, "మీ పరిస్థితి బాగాలేదు. మళ్లీ వస్తా.. పరిస్థితి మారకపోతే చాలా సీరియస్‌గా ఉంటుంది. అవసరమైతే ట్యాంకర్లు పెట్టండి, కానీ ప్రజలకు నీళ్లు ఇవ్వాల్సిందే" అని ఆదేశించారు. ఆర్టీసీ బస్సు సర్వీసులు కూడా సరిగా లేవన్న ఫిర్యాదులపై స్పందిస్తూ, "మీరు ఆంధ్రాలో ఉన్నారో, కర్ణాటకలో ఉన్నారో అర్థం కావడం లేదు. నెల రోజుల్లో పరిస్థితి మారకపోతే మీ కథ వేరేగా ఉంటుంది" అని ఆర్టీసీ అధికారికి వార్నింగ్ ఇచ్చారు. తాను ఇంత కష్టపడుతుంటే క్షేత్రస్థాయిలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని, పనితీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ క్రమంలోనే, గిరిజన సంక్షేమ హాస్టళ్లు, శాప్ వంటి కొన్ని శాఖల పనితీరును ప్రశంసించడం గమనార్హం. ప్రజలకు మెరుగైన పాలన అందించే వరకు తన పోరాటం ఆగదని చంద్రబాబు ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

## ఇది యువత సాధించిన విజయం
## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై ప్రియాంక గాంధీ

ఢిల్లీ: నీట్-యూజీ పరీక్షల అవకతవకల వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా హర్షం వ్యక్తం చేశారు. ఇది దేశ యువత సాధించిన విజయమని, వారి గొంతును ఎవరూ, ఎప్పటికీ అణచివేయలేరని ఆమె స్పష్టం చేశారు. శనివారం తన లోక్‌సభ నియోజకవర్గమైన కేరళలోని వయనాడ్‌లో విలేకరులతో మాట్లాడిన ప్రియాంక గాంధీ, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా వార్త తనను కొంత భావోద్వేగానికి గురిచేసిందని తెలిపారు. "గత పది, పన్నెండేళ్లుగా మన యువత ఎప్పుడు చైతన్యవంతమవుతుందా అని నేను అనేకసార్లు నన్ను నేను ప్రశ్నించుకున్నాను. నేడు దేశ యువత గళం విప్పింది, వారి గొంతు వినిపించింది. ఇది ఎంతో సంతోషకరమైన విషయం" అని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం తీరుపై విమర్శలు గుప్పిస్తూ, "ఆర్ఎస్ఎస్ తన భావజాలంతో మొత్తం విద్యా వ్యవస్థను నింపేస్తోంది. మన పూర్వీకుల సిద్ధాంతాలను ప్రణాళికాబద్ధంగా నాశనం చేస్తున్నారు. నిరసన తెలిపిన వారిపై అధికార బలాన్ని ప్రయోగించారు. అయితే, ప్రజలే అత్యంత శక్తివంతులని ప్రతి పాలకుడూ ఈ ఘటన ద్వారా గుణపాఠం నేర్చుకోవాలి. ఈ రోజు మన దేశాన్ని మనం తిరిగి నిలబెట్టుకుంటున్నాం" అని ఆమె వ్యాఖ్యానించారు. నీట్-యూజీ పేపర్ లీక్ ఆరోపణలపై దేశవ్యాప్తంగా విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టిన విషయం తెలిసిందే. కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ), పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ మద్దతుతో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసనలు ఉద్ధృతంగా జరిగాయి. కేంద్ర మంత్రి రాజీనామా చేయాలన్నది వారి ప్రధాన డిమాండ్‌గా ఉంది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను ప్రజాస్వామ్య విజయంగా సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, సోనమ్ వాంగ్‌చుక్ అభివర్ణించారు.

## విద్యార్థి నేత నుంచి కేంద్ర మంత్రిగా..
## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై స్పందించిన కిషన్ రెడ్డి



హైదరాబాద్: కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన నేపథ్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఆయన తన స్పందనను తెలియజేశారు. విద్యార్థి దశ నుంచే ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొంటూ, దశాబ్దాల పాటు ప్రజా సేవకు అంకితమైన ధర్మేంద్ర ప్రధాన్ యువత ఆశయాలు, ఆకాంక్షలకు ఎల్లప్పుడూ చేరువగా ఉన్నారని కొనియాడారు. విద్యార్థి నాయకుడిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన ధర్మేంద్ర ప్రధాన్, యువత ఎదుర్కొనే సమస్యలతో పాటు విద్య ద్వారా వచ్చే పరివర్తనపై క్షేత్రస్థాయిలో లోతైన అవగాహన కలిగి ఉన్నారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ అనుభవంతోనే ఆయన విద్యాశాఖ బాధ్యతలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించారని అభిప్రాయపడ్డారు. విద్యారంగంలోని క్లిష్టమైన సవాళ్లను సమన్వయం చేస్తూనే, విద్యా అభ్యాసన శక్తిపై పూర్తి విశ్వాసంతో ఆయన పనిచేశారని గుర్తుచేసుకున్నారు. భారతదేశ విద్యారంగానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, దేశ విద్యార్థుల సంక్షేమం పట్ల ఆయన చూపిన నిబద్ధత, జాతి నిర్మాణంలో ఆయన అందించిన అమూల్యమైన సహకారం ఎప్పటికీ గుర్తుండిపోతాయని ప్రశంసించారు. కేంద్ర మంత్రిగా ధర్మేంద్ర ప్రధాన్ అందించిన అంకితభావంతో కూడిన సేవలకు కిషన్ రెడ్డి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ కుదేలైందనే
## ప్రచారంలో నిజం లేదు: పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్: హైదరాబాద్‌తో పాటు తెలంగాణ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందంటూ కొంతమంది ఉద్దేశపూర్వకంగా గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని, ఇందులో ఏమాత్రం నిజం లేదని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖ వద్ద ఉన్న స్పష్టమైన గణాంకాలే ఇందుకు నిదర్శనమని అన్నారు. గత రెండున్నరేళ్ల ప్రజా ప్రభుత్వ పాలనలో 15 నుంచి 20 శాతం రియల్ ఎస్టేట్ అభివృద్ధి జరిగిందని, ప్లాట్ల విక్రయాలు ఏకంగా 40 శాతం వరకు పెరిగాయని వెల్లడించారు. గత పదేళ్ల పాలనతో పోలిస్తే ఈ రెండున్నరేళ్లలోనే రెసిడెన్షియల్ మార్కెట్ విశేషంగా పుంజుకుందని తెలిపారు. 2004-2014 మధ్య నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రుల దూరదృష్టి వల్లే ఓఆర్ఆర్, అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటీ సెక్టార్ అభివృద్ధితో హైదరాబాద్ రోల్ మోడల్‌గా మారి ప్రపంచ దృష్టిని ఆకర్షించిందని మంత్రి గుర్తుచేశారు. ఇటీవలి దావోస్ పర్యటనలో కూడా పలువురు అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు నగరంలో పెట్టుబడులకు ఆసక్తి చూపారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా రూ.7 వేల కోట్లతో మూసీ ప్రక్షాళన, సుందరీకరణ ప్రాజెక్టును చేపడుతున్నామని... తొలి విడత 28 కిలోమీటర్ల పరిధికి వారం పది రోజుల్లో టెండర్లు పిలవనున్నట్లు వెల్లడించారు. అలాగే పాతబస్తీని కలుపుతూ రెండో విడతగా రూ.24 వేల కోట్ల వ్యయంతో 76 కిలోమీటర్ల మేర మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్ నుంచి ఓఆర్ఆర్‌లను కలుపుతూ రేడియల్ రోడ్ల నిర్మాణ ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో భూముల భద్రత, భరోసా కోసం 'భూభారతి' చట్టాన్ని అందుబాటులోకి తెచ్చామని, దానిలోని చిన్నపాటి సాఫ్ట్‌వేర్ సమస్యలను మరో 15-20 రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే జీహెచ్ఎంసీ/కోర్ పరిధిలోని పేదల కోసం తొలి విడతగా లక్ష ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. రియల్ ఎస్టేట్ ప్రతినిధుల కోరిక మేరకు అనుమతుల ప్రక్రియలో 'ఫాస్ట్ ట్రాక్' సౌకర్యాన్ని కల్పించేందుకు ప్రయత్నిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

## రేపటి సిద్దిపేట ప్రజావాణి రద్దు:జిల్లా కలెక్టర్ కె. హైమావతి

**జిల్లా ప్రజలకు కలెక్టరేట్ రావద్దని విజ్ఞప్తి..జనాభా లెక్కలు,రీ-సర్వే శిక్షణలతో ప్రజావాణి రద్దు**



సిద్దిపేట, జూలై 25ఈ నెల 27వ తేదీ సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు.సోమవారం జనాభా లెక్కలు, భూముల రీ-సర్వేకు సంబంధించిన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్న నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు వెల్లడించారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి, జూలై 27న ప్రజావాణి కోసం ఐడీఓసీకి రావద్దని సూచించారు.శిక్షణ కార్యక్రమాలు పూర్తయిన అనంతరం వచ్చే సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమాన్ని యథావిధిగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ కె. హైమావతి స్పష్టం చేశారు.

## పేదల బియ్యంతో అక్రమ వ్యాపారం.. గజ్వేల్ రేషన్ మాఫియాపై పీడీ యాక్ట్



సిద్దిపేట, జూలై 25 ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా పేదలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి, నిల్వ ఉంచి, బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తున్న గజ్వేల్‌కు చెందిన బచ్చు రత్నాకర్ (46)పై సిద్దిపేట పోలీసులు పీడీ యాక్ట్ నమోదు చేసి, శనివారం చెర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించారు.పోలీసుల వివరాల ప్రకారం, బచ్చు రత్నాకర్ ఎలాంటి చెల్లుబాటు అయ్యే లైసెన్స్ లేకుండా రేషన్ కార్డుదారులు, రేషన్ డీలర్ల నుంచి తక్కువ ధరలకు పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి, రాయిపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలోని ఓ రైస్ మిల్లులో అక్రమంగా నిల్వ ఉంచి రీసైక్లింగ్ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నాడు. దీంతో పేదలకు అందాల్సిన నిత్యావసర వస్తువుల సరఫరాకు తీవ్ర విఘాతం కలుగుతోంది.నిందితుడిపై ఇప్పటికే 2024లో రెండు కేసులు, 2026లో నాలుగు కేసులు నమోదైనప్పటికీ అక్రమ కార్యకలాపాలు కొనసాగించడంతో, అతని నేర చరిత్రను పరిశీలించిన అనంతరం సిద్దిపేట పోలీస్ కమిషనర్ రశ్మి పెరుమాళ్, ఐపీఎస్ పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం నిందితుడిని అరెస్టు చేసి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా చెర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించారు.పేదల కోసం ఉద్దేశించిన రేషన్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలించే వారిపై భవిష్యత్తులోనూ కఠినమైన చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని పోలీస్ కమిషనర్ రశ్మి పెరుమాళ్ హెచ్చరించారు.

## కలగానే మిగిలిపోతున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు




బెల్లంపల్లి)మంచిర్యాల జిల్లా కలెక్టర్ సమక్షంలో అట్టహాసంగా డబల్ బెడ్ రూమ్ లను లక్కీ డ్రా పద్ధతిలో నిర్వహించి,లక్కీ డ్రా లో వెళ్లిన వారికి వెంటనే అందజేస్తామని చెప్పి ఇంతవరకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులైన వారికి ఇంతవరకు కేటాయించకపోవడం సిగ్గుచేటు అని ఎంసిపిఐయు నాయకులు సబ్బని రాజేంద్రప్రసాద్,పసులేటి వెంకటేష్ లు అన్నారు.శనివారం వారు పార్టీ కార్యాలయంలో మాట్లాడుతు ఇండ్లు కేటాయించేందుకు డ్రా తీసి మూడు నెలలు అవుతున్న సంబంధిత పాలకులు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.లక్కీ డ్రా లో వెళ్లిన అర్హులు అయోమయంలో పడి తమకు డ్రాలో వెళ్లిన డబల్ బెడ్ రూంలు తమ చేతికి అందుతాయోలేదోనని ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం దారుణం అని,ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి లక్కీ డ్రా లో డ్రా వెళ్లిన ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ లు అందించాలని డిమాండ్ చేశారు.లేనియెడల డబల్ బెడ్ రూమ్ ల లక్కీ డ్రా లో వెళ్లిన ప్రతి ఒక్కరిని సమన్వయపరిచి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో నాయకులు తోగరి రాహుల్,ఆకాష్ పాల్గొన్నారు.

## ఊరూరా విస్తృత స్థాయిలో జలసిరి కార్యక్రమాలను చేపట్టాలి

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( జూలై 25 : ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'తెలంగాణ జలసిరి' కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో విస్తృత స్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) సూచించారు. అన్ని జిల్లాల అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)లు, డీ.ఆర్.డీ.ఓలు, జెడ్పీ సీ.ఈ.ఓలు, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో, ఎం.పీ.డీ.ఓలతో మంత్రి సీతక్క శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సెర్ప్ సీ.ఈ.ఓ దివ్యదేవరాజన్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత ప్రతికూల పరిస్థితుల్లో వీబీజీ రామ్-జీ (ఎదీ+-=ూవీ-+) పథకం కింద గ్రామాల్లో ఇంకుడుగుంతలు, ఊట కుంటలు, పంట కుంటలు, బోరు బావుల రీఛార్జ్ నిర్మాణాలు విరివిగా చేపట్టి కూలీలకు ఉపాధి కల్పించాలని అన్నారు. గ్రామ సభలను నిర్వహిస్తూ ఈ పనుల ఆవశ్యకత గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, వచ్చే ఆగస్టు 15వ తేదీ నాటికి అన్ని గ్రామాలలో ఈ పనులు పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు. రానున్న రోజుల్లో నీటి కొరతను ఎదుర్కొనేందుకు ప్రతి వర్షపు చుక్కను భూమిలోకి ఇంకించి భూగర్భ జలాలను పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా ప్రభుత్వం వీబీజీ రామ్-జీ పథకం కింద ఇంకుడుగుంతలు, పంట కుంటలు, ఊట కుంటలు, బోరు బావుల రీఛార్జ్ వంటి నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో విరివిగా జలసిరి కార్యక్రమం అమలయ్యేలా చూడాలన్నారు. ఈ పనుల పరిశీలన కోసం మండల స్థాయిలో గ్రామీణ నీటి సరఫరా ఏ.ఈ, పంచాయతీరాజ్ ఏ.ఈ, ఎం.పీ.డీ.ఓ, ఎం.పీ.ఓ, ఏ.పీ.ఓలతో కమిటీని ఏర్పాటు చేసి, వారి అధ్వర్యంలో పనులను పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. ప్రతీచోట పండగ వాతావరణంలో జలసిరి కార్యక్రమాలు అమలు జరగాలని, ఆయా శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. కూలీలకు చేతినిండా పని కల్పిస్తూ, పనిదినాల లక్ష్యాన్ని సాధించడంతో పాటు నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చొరవ చూపాలని హితవు పలికారు. వీబీజీ రామ్-జీ పథకం కింద 318 రకాల పనులను చేపట్టవచ్చని, అయితే ప్రస్తుత తరుణంలో భూగర్భ జలాల పెంపునకు దోహదపడే జలసిరి కార్యక్రమాల అమలుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా వన మహోత్సవంలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటించాలని దిశా నిర్దేశం చేశారు. గ్రామ సభలలో చర్చించుకుని చేపట్టే ప్రతి పని ప్రజలకు ఉపయోగకరంగా నిలువాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉద్యమానికి విజయం...

**చర్చలతో కేంద్ర ప్రభుత్వం--సీజేపీ ఒప్పందం ప్రజాస్వామ్య విజయానికి నిదర్శనం**

**కేశంపేట్ మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**



పజా సమస్యలను ప్రారంభం నుంచే చర్చల ద్వారా పరిష్కరించి ఉంటే దేశవ్యాప్తంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, ఆందోళనలు నివారించేవని కేశంపేట్ మాజీ జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు. ప్రజల గొంతును అణిచివేయడం, నిరసనలను నిర్లక్ష్యం చేయడం కంటే సంభాషణ ద్వారా సమస్యలను పరిష్కరించడమే నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమని ఆమె పేర్కొన్నారు.ఆలస్యమైనా కేంద్ర ప్రభుత్వం చర్చలకు ముందుకు వచ్చి సీజేపీతో ఒప్పందానికి రావడం సానుకూల పరిణామమే అయినప్పటికీ, ఒప్పందంలో ఇచ్చిన ప్రతి హామీని చిత్తశుద్ధితో, నిర్దిష్ట కాలవ్యవధిలో అమలు చేయాల్సిన పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైనే ఉందని ఆమె స్పష్టం చేశారు.దేశంలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలంటే ప్రజల గొంతును వినడం, చర్చలకు ప్రాధాన్యం ఇవ్వడం, రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవించడం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల హక్కులు, రాజ్యాంగ పరిరక్షణ, శాంతియుత ప్రజాస్వామ్య ఉద్యమాలకు అండగా నిలుస్తుందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ఒప్పందంలో ఇచ్చిన హామీలను త్వరితగతిన అమలు చేసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి కోరారు.

## జూలై 27, 28, 29 తేదీలలో అన్ని మండలాల రైతు వేదికల్లో విత్తన మేళాలు



ఎల్-నినో పరిస్థితుల నేపథ్యంలో రంగారెడ్డి జిల్లాలో రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలు, కూరగాయల సాగు వైపు మొగ్గు చూపేలా వ్యవసాయ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ మేరకు జిల్లా, మండల స్థాయిల్లో రైతులకు అవగాహన సమావేశాలు నిర్వహించి, కంటింజెన్సీ ప్రణాళికను రూపొందించినట్లు రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారిణి సుజాత తెలిపారు.ఈ ప్రణాళికలో భాగంగా జిల్లాలోని 24 మండలాల పరిధిలో ఉన్న రైతు వేదికలలో రైతులకు అవసరమైన ఆరుతడి పంటల విత్తనాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ముఖ్యంగా కంది, పెసర, ఆముదం, సజ్జలు, ప్రొద్దుతిరుగుడు వంటి పంటలతో పాటు వివిధ రకాల కూరగాయల విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంటాయి.రైతులు తమ అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన విత్తనాలను సులభంగా కొనుగోలు చేసుకునేందుకు జూలై 27, 28, 29 తేదీలలో జిల్లాలోని అన్ని మండలాల రైతు వేదికలలో విత్తన మేళాలు నిర్వహించబడతాయని తెలిపారు.అందువల్ల జిల్లాలోని రైతులు ఈ విత్తన మేళాలకు పెద్ద సంఖ్యలో హాజరై, తమ ప్రాంత పరిస్థితులకు అనుకూలమైన పంటల విత్తనాలను కొనుగోలు చేసి, ప్రభుత్వ సూచనల మేరకు ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి, రంగారెడ్డి జిల్లా ఒక ప్రకటనలో తెలిపారు.

## కొమురవెల్లి పుణ్యక్షేత్రం రైల్వే స్టేషన్‌కు జూలై 26న ప్రారంభోత్సవం




సిద్దిపేట, జూలై 24 కొమురవెల్లి మల్లన్న ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం నిర్మించిన కొమురవెల్లి పుణ్యక్షేత్రం రైల్వే స్టేషన్ను ఈ నెల 26న కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, హైదరాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ సంతోష్ కుమార్ వర్మతో పాటు పలువురు అధికారులు హాజరుకానున్నారు.మనోహరాబాద్--సిద్దిపేట కొత్త రైల్వే మార్గంలో భాగంగా సుమారు రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ స్టేషన్‌లో హై లెవెల్ ప్లాట్‌ఫారం, ప్లాట్‌ఫారం షెల్టర్, వేచి ఉండే గది, తాగునీటి సౌకర్యం వంటి ఆధునిక వసతులు కల్పించారు.ప్రస్తుతం సికింద్రాబాద్--సిద్దిపేట మధ్య నడుస్తున్న నాలుగు డెమూ రైళ్లకు ఈ స్టేషన్‌లో అదనపు స్టాపేజీ ఏర్పాటు చేశారు. ప్రారంభోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సిద్దిపేట--సికింద్రాబాద్ డెమూ రైలు (నం. 77654)కు కొమురవెల్లి పుణ్యక్షేత్రం స్టేషన్ నుంచి జెండా ఊపి ప్రారంభించనున్నారు.ఈ రైల్వే స్టేషన్‌తో కొమురవెల్లి మల్లన్న ఆలయానికి వచ్చే భక్తులతో పాటు ఉద్యోగులు, విద్యార్థులు, స్థానిక ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యం లభించనుంది. అలాగే ఆధ్యాత్మిక పర్యాటకానికి ఊతమివ్వడంతో పాటు ప్రాంతీయ సామాజిక, ఆర్థిక అభివృద్ధికి కూడా దోహదం చేయనుంది.

## ప్రజల చెంతకే పోలీస్.... నేరరహిత సమాజమే లక్ష్యంగా కమ్యూనిటీ కాంటాక్ట్...

జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు.



మంచిర్యాల జిల్లా ప్రతినిధేరాల నిర్మూలన,శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా,మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్ ఆదేశాల మేరకు జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎక్సైజ్ అధికారులతో శనివారం తెల్లవారుజామున కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎసన్వాయి గ్రామంలో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటిని తనిఖీ చేస్తు నివాసితుల వివరాలను సేకరించారు.గ్రామంలోకి కొత్త వ్యక్తులు ఎవరైనా వచ్చారా లేదా అనుమానాస్పద వ్యక్తులు తలదాచుకుంటున్నారా అనే కోణంలో విస్తృతంగా సోదాలు నిర్వహించి,సరైన ధ్రువపత్రాలు లేని 30ద్విచక్ర వాహనాలు,5 ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతు ప్రజలలో భద్రతా భావాన్ని పెంపొందించడం,నేరస్తుల కదలికలపై నిఘా ఉంచడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు.చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు.ముఖ్యంగా అరైవ్ అలైవ్ ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.మద్యం సేవించి వాహనం నడపడం,అతి వేగం లాంటి నిర్లక్ష్యపు చర్యల వల్ల కుటుంబాలు వీధిన పడుతున్నాయని,హెల్మెట్,సీట్‌బెల్ట్ ధరించడం వల్ల ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని వివరించారు వాహనదారులు తప్పనిసరిగా అన్ని రకాల పత్రాలను కలిగి ఉండాలని,నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.మహిళలు,చిన్న పిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని,ఏదైనా ఆపద కలిగితే వెంటనే స్థానిక పోలీసులకు,డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు.గ్రామాల రక్షణ కోసం ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని,సిసి కెమెరాలు నేరాల అదుపులో కీలక పాత్ర పోషిస్తాయని సూచించారు.అనంతరం గ్రామంలోని గుడుంబా ప్రభావిత ప్రాంతాలపై ఎక్సైజ్ పోలీసులు సివిల్ పోలీసులు మెరుపు దాడులు నిర్వహించి,సుమారు 1000లీటర్ల బెల్లపు పానకాన్ని అక్కడికక్కడే ధ్వంసం చేశారు.30లీటర్ల నిషిద్ధ గుడుంబాను స్వాధీనం చేసుకుని తయారీ,విక్రయాలకు పాల్పడుతున్న 9మంది వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు చెన్నూరు ఎక్సైజ్ సీఐ హరి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో చెన్నూరు రూరల్ సిఐ ఆర్ కృష్ణ,ఎక్సైజ్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ రామ్ రెడ్డి,ఎక్సైజ్ సిఐ లు సమ్మయ్య,అక్బర్ హుస్సేన్,కోటపల్లి, నీల్వాయి ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావాలను ఎదుర్కొనేందుకు రైతులు ముందస్తు చర్యలు చేపట్టాలి

తక్కువ నీటితో సాగు చేసే ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి --- బాపట్ల జిల్లా వ్యవసాయ అధికారి ఏ. లక్ష్మి



బాపట్ల, శివసూర్య,జూలై 25:ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, వర్షపాతంలో హెచ్చుతగ్గులు, ఉష్ణోగ్రతల పెరుగుదల వంటి పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని బాపట్ల జిల్లా వ్యవసాయ అధికారి ఏ. లక్ష్మి సూచించారు. బాపట్లలోని పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ సెంటర్‌లో ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం, బాపట్ల జిల్లా ఆధ్వర్యంలో ఎల్‌నినో ప్రభావాలపై ముందస్తు సన్నద్ధత, నివారణ వ్యూహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఏరువాక కేంద్రం సమన్వయకర్త డా. కె. అచ్చుత రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి ఏ. లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు, బలమైన గాలులు వీచే సమయంలో క్షేత్రస్థాయి వ్యవసాయ పనులను నివారించాలని అలాగే ఎరువుల వినియోగం, పురుగుమందుల పిచికారీ, ఆకులపై పోషక ద్రావణాల పిచికారీ చేయరాదని తెలిపారు. దీర్ఘకాలం వర్షాభావ పరిస్థితులు కొనసాగితే మల్చింగ్, అంతర సాగు, సకాలంలో కలుపు తీయడం, గట్ల వారీగా గట్లు వేయడం వంటి పద్ధతుల ద్వారా నేలలోని తేమను సంరక్షించుకోవాలని రైతులకు సూచించారు. బాపట్ల వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఒ హెడ్ డా. బి. కృష్ణవేణి మాట్లాడుతూ ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్న నేపథ్యంలో వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలను క్రమం తప్పకుండా పాటిస్తూ, సకాలంలో పంట నిర్వహణ పద్ధతులను అవలంబించాలని ఆమె కోరారు. ఏరువాక కేంద్రం సమన్వయకర్త డా. కె. అచ్చుత రాజు మాట్లాడుతూ రైతులు తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని, పంటల ఎంపికలో శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్తలు డా. డి.డి. స్మిత్, డా. పి. మధువాణి, డా. కె. అన్నీ మృదుల, ప్రిన్సిపల్ సైంటిస్ట్, ఏడీఏలు జి. శ్రీనివాసరెడ్డి, టి. రత్నకుమారి, వి రమేష్ తో పాటు శాస్త్రవేత్తలు, వివిధ లైన్ డిపార్ట్‌మెంట్ల అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కారం కొరకు "డయల్ యువర్ ఎమ్మెల్యే "



మెళియాపుట్టి, శివ సూర్య జూలై 25: పాతపట్నం శాసనసభ్యులు ఆధ్వర్యంలో నేడు(ఆదివారం)ప్రజల సమస్యలను తెలుసుకుని, సమస్యలు తక్షణమే పరిష్కరించే దిశగా "డయుల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం స్థానిక శాసనసభ్యులు కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు టిడిపి పార్టీ కార్యాలయం నుంచి తెలియజేశారు. నియోజకవర్గంలో ప్రజలు ఈ ఫోన్ -6303045925- నెంబర్ కి కాల్ చేసి తమ యొక్క సమస్యలను నేరుగా ఎమ్మెల్యే కి తెలియపరచవచ్చని అన్నారు. తక్షణమే కొన్ని సమస్యలు పరిష్కారమయ్యే దిశగా చర్యలు ఉంటాయని తెలియజేశారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సాయంత్రం 3 గంటల నుంచి 4 గంటల మధ్య కాలంలో మాత్రమే ఈ నెంబర్ కు ఫోన్ చేసి మీ యొక్క సమస్యలను తెలియపరచ వలసిందిగా పార్టీ కార్యాలయం నుంచి పిలుపునిచ్చారు.

## నీట్ విద్యార్థుల ఐక్య పోరాటానికి దక్కిన అరుదైన గౌరవం

**-- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై మాజీ ఏయు విద్యార్థి నాయకులు గోరుశెట్టి వెంకటరమణ వ్యాఖ్య**



మెళియాపుట్టి, శివ సూర్య జూలై 25 : నీట్ పరీక్షా పత్రం లీకేజీ వ్యవహారంలో నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయడం అత్యంత శు భపరిణామమని ఆంధ్ర విశ్వవిద్యాలయం మాజీ విద్యార్థి సంఘ నాయకుడు గోరుశెట్టి వెంకటరమణ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకునేలా జరిగిన నీట్ పేపర్ లీకేజీపై దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత చేపట్టిన నిరసనలు, పోరాటాల ఫలితంగానే కేంద్ర మంత్రి రాజీనామా చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. విద్యార్థులు ఐక్యంగా నిలబడితే సాధించలేనిది ఏదీ లేదని ఈ సంఘటన మరోసారి రుజువు చేసిందని ఆయన వ్యాఖ్యానించారు."తమ హక్కులు, న్యాయమైన డిమాండ్ల కోసం రాజీలేని పోరాటం చేసిన విద్యార్థి లోకానికి, వారికి మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక అభినందనలు. విద్యార్థుల శ్రమకు, భావి భారత భవిష్యత్తుకు ముప్పు వాటిల్లితే యువత ఊరుకోదని ఈ సంఘటన స్పష్టం చేసింది. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం ఇటువంటి పోటీ పరీక్షల నిర్వహణలో పారదర్శకతను పెంచాలని, పేపర్ లీకేజీలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుని భవిష్యత్తులో ఏ ఒక్క విద్యార్థికి అన్యాయం జరగకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.

## భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన

**ఏ పీ ఐ ఐ సి చైర్మన్ మంతెన రామరాజు, అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు**

**ఆగస్టు 1 వ తేదీన జరగబోయే విమానాశ్రయ ప్రారంభోత్సవ ఏర్పాట్లపై సమీక్ష**

**ప్రారంభోత్సవ నిర్వహణ కమిటీ సభ్యుడిగా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే ఎంజీఆర్**





మెళియాపుట్టి, శివ సూర్య జూలై 25: పాతపట్నం శాసనసభ్యులు అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు శనివారం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. వివరాలు కి వెళ్తే... భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం ఆగస్టు 1న జరగనున్న ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా చేపడుతున్న ఏర్పాట్లను పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు పరిశీలించారు. కార్యక్రమం నిర్వహణ కమిటీ సభ్యుడిగా ఏ పీ ఐ ఐ సీ చైర్మన్ మంతెన రామరాజు తో కలిసి ప్రారంభోత్సవ వేదిక, ప్రజా సౌకర్యాలు, రాకపోకల ఏర్పాట్లు తదితర అంశాలను సమీక్షించారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేసి అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.

## తొలి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ అధికారులు



పాలకుర్తి జులై 25 పాలకుర్తి మండల కేంద్రంలోతొలి ఏకాదశి విశేషాన్ని పురస్కరించుకుని కేంద్రంలోని స్వయంభూ శ్రీ సోమేశ్వర లక్ష్మినరసింహస్వామి దేవాలయంలో లోకకళ్యాణార్థం శ్రీ సోమేశ్వరస్వామి వారికి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, శివసహస్రనామార్చన, బిల్వార్చన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి పంచామృత అభిషేకం, నూతన వస్త్ర అలంకరణ, నూతన పవిత్ర ధారణ, విష్ణు సహస్రనామ పారాయణ నీరాజన మంత్రపుష్పములు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఈఓ లక్ష్మీ ప్రసన్న ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి.





కంగ్టి మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి గా విశిష్ట సేవలందించి, డిప్యూటీ సీఈవో (ఐవజూబ్ఎ జజుూ) గా పదోన్నతి పొందిన యం. సత్యయ్య గారు తమ బాధ్యతలను అత్యంత నిష్ఠతో, సామర్థ్యంతో నిర్వహించారని లినారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి కొనియాడారు. కంగ్టి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సత్యయ్య గారి అభినందన - వీడ్కోలు సభ కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్యే గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సత్యయ్య గారిని శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేసి ఆయనకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు మాట్లాడుతూ..."కంగ్టి మండలంలో ఎంపీడీఓగా సత్యయ్య గారు ప్రజలకు, ప్రజాప్రతినిధులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన సేవా తత్పరత, పాలనా సామర్థ్యం ప్రశంసనీయం. డిప్యూటీ సీఈవోగా పదోన్నతి పొందడం ఎంతో సంతోషదాయకం. నూతన బాధ్యతల్లో కూడా వారు మరింత ఉన్నతమైన పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని, వారి భవిష్యత్ జీవితం సంతోషకరంగా సాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను."ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి. ఎంపీడీవో దయాకర్ రావు. ఎంపీ ఓ లక్ష్మయ్య. మండల ప్రజాప్రతినిధులు వినోద్ పటేల్. రమేష్ చౌహాన్. నాగన్న. పరశురాం. గణపతి. మనోజ్ పటేల్. మండలానికి సంబంధించిన సర్పంచులు, ఉప సర్పంచ్లు, వివిధ శాఖల అధికారులు, నాయకులు, స్థానిక ప్రజలు మరియు సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కంగ్టి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీని ఆకస్మిక తనిఖీ చేసిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు



నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ ను ఈరోజు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణమంతా కలియతిరిగిన ఎమ్మెల్యే గారు, తరగతి గదులు, వసతులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో నేరుగా ముచ్చటించి కళాశాలలో అందుతున్న విద్య, భోజన వసతి, మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారుఅలాగే పాఠశాల ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఉపాధ్యాయులతో సమగ్రంగా చర్చించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను గమనించిన ఎమ్మెల్యే గారు స్పందిస్తూ... త్వరలోనే ఈ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు మాట్లాడుతూ:"ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే మా ముఖ్య ఉద్దేశం. విద్యార్థులంతా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి, సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలి."ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండలానికి సంబంధించిన సర్పంచులు ఉప సర్పంచ్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు



విద్యా ర్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పి ంచడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు అన్నారు. కంగ్టి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనులకు రూ. 28.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే గారు ఈరోజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కళాశాలలో భవనాల మరమ్మతులు, విద్యుత్ సదుపాయాల మెరుగుదల, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్య వ్యవస్థ అభివృద్ధి వంటి పనులు పూర్తయితే విద్యార్థులు మరింత సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించే అవకాశం కలుగుతుందన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ప్రభుత్వ విద్యాసంస్థలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి, నాణ్యమైన విద్య అందించే దిశగా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యాభివృద్ధే సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండలానికి సంబంధించిన సర్పంచులు ఉప సర్పంచ్లు, సంబంధిత శాఖ అధికారులు, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత చూపిన ధైర్యం మరియు పోరాటం

కేంద్ర విద్యా మంత్రి రాజీనామా సిపి (ఐ)ఎం



పాలకుర్తి జూలై 25పాలకుర్తి మండల కేంద్రంలో దేశములో నీట్ పేపర్ లీక్ అవడంవల్ల 22 మంది విద్యార్థుల ఆత్మహత్యలకు దారి తీసిన పేపర్ లీకులపై జవాబిదారి తనం కోసం పోరాడిన దేశంలోని విద్యార్థులకు యువతకు సిపి ఐ ఎం అభినందనలు తెలియజేస్తుందని పాలకుర్తి మండల కమిటీ వారు తెలిపారు. శనివారం పాలకుర్తి మండల కేంద్రంలో సిపి ఐఎం మండల కమిటీ ఆధ్వర్యంలో టపాసులు పేల్చారు. ఈ సందర్భంగా సిపి ఐఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల సాంబయ్య సిపి ఐ ఎం మండల కమిటీ సభ్యులు సోమసత్యం పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వం ఉపయోగించిన లాటీలు మరియు ఇతర అణిచివేత చర్యలను సైతం ఎదుర్కొని వివిధ వర్గాల ప్రజలు మరియు దేశ విద్యార్థులు యువత ప్రదర్శించిన దృఢ సంకల్పం మరియు చేసిన త్యాగాల వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు .యువత చూపిన ధైర్యం మరియు పట్టుదల భారత ప్రజాస్వామ్యానికి శుభసూచకం అన్నారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పదవి నుండి వైదొలగడాన్ని స్వాగతిస్తున్నప్పటికీ పదే పదే జరుగుతున్న పేపర్ లీకులు ప్రధానంగా బాధ్యత వహించే నేషనల్ టెస్టింగు ఏజెన్సీని రద్దు చేయాలన్నారు. పరీక్షల వికేంద్రీకరణ జరగాలన్న తమ డిమాండ్ ను సిపి ఐ ఎం మరోసారి పునరుద్ఘాటించారు . వాణిజ్య కరణ, కేంద్రీకరణ మతతత్వాన్ని ప్రధాన అంశాలుగా కలిగిన జాతీయ విద్యా విధానం 2020 ను కూడా రద్దు చేయాలని కోరారు . చర్యలు తీసుకునే అంతవరకు ప్రశ్నపత్రాల లీకులు వివక్షల గాథ కొనసాగుతుందని తమ భవిష్యత్తుకు సంబంధించిన ఈ డిమాండ్లపై విద్యార్థులు, యువజన ఉద్యమాలు ప్రచారం చేసి ఆందోళన లు కొనసాగిస్తాయని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపి ఐ ఎం మండల కమిటీ సభ్యులు మాసంపల్లి నాగయ్య, సిపిఎం సీనియర్ నాయకులు సోమ అశోక్ బాబు, బుర్రి ప్రసాద్, రాపోలు సోమేశ్వర్, లిబరేషన్ నాయకులు జీడి సోమయ్య, సిఐటియు నాయకులు పెద్దపురం, పెండ్లి భాస్కర్, కుమార్, నరసయ్య, యాదగిరి, ఎల్లయ్య, సమ్మన్న, ఫరీదు, పరశు రాములు, సారయ్య, ఉప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇన్స్పైర్ మానక్ 2026--27 పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



మహబూబాబాద్, జూలై 25:జిల్లాలోని విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత, వినూత్న ఆలోచనలను ప్రోత్సహించే కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం ఇన్స్పైర్ మానక్ అవార్డ్స్ -- 2026--27 పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ శనివారం జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇన్స్పైర్ మానక్ కార్యక్రమం విద్యార్థులలో శాస్త్రీయ ఆవిష్కరణలకు బాటలు వేసే గొప్ప వేదిక అని పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, జాతీయ స్థాయికి తీసుకెళ్లే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా లభిస్తుందని తెలిపారుజిల్లాలోని అన్ని యాజమాన్యాల మండల విద్యాధికారులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ప్రతి పాఠశాల నుండి అత్యధిక సంఖ్యలో నాణ్యమైన విద్యార్థి నామినేషన్లు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారువిద్యార్థుల్లో సమస్యలను గుర్తించి వాటికి వినూత్న పరిష్కారాలను ఆలోచించే అలవాటును పెంపొందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. ప్రతి పాఠశాలలో సైన్స్, సృజనాత్మకత మరియు ఆవిష్కరణలకు అనుకూల వాతావరణాన్ని కల్పించాలని కోరారుజిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ, ఇన్స్పైర్ మనక్ 2026--27 నామినేషన్లను ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా 100% పూర్తి చేయాలని, ప్రతి ఎమ్ ఈ ఓ తమ మండలంలోని అన్ని పాఠశాలలను నిరంతరం పర్యవేక్షిస్తూ అర్హులైన విద్యార్థుల నామినేషన్లు నమోదు చేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు ఇంకా ఈ కార్యక్రమంలో డీఎస్ఓ అప్పారావు, కోఆర్డినేటర్లు పూర్ణచందర్, వెంకటేశ్వర్లు, గాయత్రి, సురేష్ డిసిపి అసిస్టెంట్ సెక్రటరీ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలి

### డి పి ఆర్ ఓ కు వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా వినతిపత్రం అందజేత



అరుణప్రభ 25 జూలై మహబూబాబాద్ అర్బన్ అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు మంజూరు చేయాలని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా మహబూబాబాద్ జిల్లా ఆడహాక్ కమిటీ కన్వీనర్ హనుమండ్ల రామకృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల శాఖ అధికారి (డిపిఆర్ఓ) కార్యాలయంలో డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్‌ను ఆడహాక్ కమిటీ సభ్యులతో కలిసి జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా హనుమండ్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అనేక మంది జర్నలిస్టులు అర్హతలు ఉన్నప్పటికీ అక్రిడిటేషన్ కార్డులు పొందకుండా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన అర్హత ప్రమాణాలను పూర్తి చేసిన ప్రతి జర్నలిస్టుకు ఎలాంటి వివక్ష లేకుండా అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులు సమాజానికి సమాచారాన్ని చేరవేసే వారధులుగా పనిచేస్తున్నారని, వారి సేవలను గుర్తించి తగిన గౌరవం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘటన కార్యదర్శి అంబాల కుమారస్వామి, సంయుక్త కన్వీనర్లు పల్లె శ్రీనివాస్, బండ రాజ్ కుమార్, రాచగొల్ల సత్యనారాయణ, కో-కన్వీనర్లు కొండి సాయి కిరణ్, మురుదొడ్డి కార్తీక్, దొంత పురుషోత్తం, హెచ్. ప్రవీణ్, శివరామకృష్ణ, తక్కెళ్లపల్లి శ్రీనివాస్, ఆంగోతు లక్ష్మణ్, శ్రీరాంపసాద్ మిట్టగడుపుల మహేందర్ పాల్గొన్నారు.

## ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు. వైష్ణవ ఆలయాలను దర్శించుకున్న భక్తులు.



ఎల్లారెడ్డిపేట . ఎల్లారెడ్డి పేట మండలంలోని అన్ని గ్రామాలలో తొలి ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి .గ్రామాలలోని వైష్ణవ ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో వెళ్లి విష్ణు మూర్తి అవతారంలో నీ దేవుణ్ణి దర్శించుకున్నారు. మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని మల్లేషూని గుట్ట పై ఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీ గోదాదేవి భూదేవి సమేత శ్రీ రాచర్ల వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయంలోని గోదాదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు. తొలి ఏకాదశి సందర్భంగా ఆలయంలో శ్రీ సుదర్శన నారసింహ హోమాన్ని ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. భక్తులకు ఇబ్బందికలు తలెత్తకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. అలాగే ఎల్లారెడ్డి పేటలోని హనుమాన్ ఆలయాలు, వేణుగోపాల స్వామి ఆలయం, గొల్లపల్లి లోని వేణుగోపాల స్వామి ఆలయం, బొప్పాపూర్ లోని చెన్న కేశవ స్వామి, శివాలయాలను, బొప్పాపూర్ గొల్లపల్లి శివారులోని ముడుగుళ్ళ హనుమాన్ ఆలయాలను, మండలంలోని అన్ని ఆలయాలలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. తొలి ఏకాదశి రోజు సందర్భంగా భక్తులు ఉపవాస దీక్షతో నారాయణ నామస్మరణ చేసుకున్నారు.

## ఎల్లారెడ్డి పేట లో పునః ప్రారంభమైన నగర సంకీర్తన .



ఎల్లారెడ్డిపేట .ఎల్లారెడ్డిపేట లో తొలి ఏకాదశి సందర్భంగా నగర సంకీర్తన కార్యక్రమం పునః ప్రారంభం అయింది. కిషన్ దాస్ పేట లోనీ మహాలక్ష్మి ఆలయం నుండి, పోచమ్మ ఆలయం, రాగి చెట్టు హన్మండ్లు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన భక్తులునగర సంకీర్తన కార్యక్రమం ను ప్రారంభించారు. ఎల్లారెడ్డి పేటకు చెందిన గోసికె దేవదాసు ఆధ్వర్యంలో నగర సంకీర్తన కార్యక్రమాన్ని పునః ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోతు ఆంజనేయులు, సుంకి సత్యనారాయణ, మేగీ నర్సయ్య, మ్యాన నాగభూషణం, సుంకి వేణు, వలకాటి సిద్ధిరాములు, చింతకింది జగదీష్ పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం.

అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.

స్వీయారక్షణార్థం కాలనిలలో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.

అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి.

సరైన పత్రాలు లేని 60 ద్విచక్ర వాహనాలు,03 లీటర్ల మద్యం స్వాధీనం.

సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి.





ఎల్లారెడ్డిపేట .జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు శనివారం ఉదయం సిరిసిల్ల డీఎస్పీ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని రాజీవ్ నగర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 60 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకుని, సంబంధిత యజమానులు అవసరమైన పత్రాలు సమర్పించి వాహనాలను తీసుకెళ్లాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న కొక్కుల ఆంజనేయులుపై కేసు నమోదు చేసి, 3 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. నేరాల నియంత్రణలో భాగంగా పోలీసులు అనుమానిత ,సస్పెక్ట్ వ్యక్తులను తనిఖీ చేసి వారి ప్రస్తుత కదలికలు, స్థితిగతులపై ఆరా తీశారు. ప్రస్తుతం వారు ఎలాంటి ఉపాధి చేస్తున్నారు, ఎక్కడ నివాసం ఉంటున్నారు,అనే వివరాలను సేకరించి చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడకుండా ఉండాలని సూచించారు. ప్రజల రక్షణతో పాటు వారికి భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రాంతాల్లోకి కొత్తగా వచ్చే వ్యక్తులు లేదా నేరస్తులు షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయాలు కూడా గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. అలాగే స్వీయ రక్షణ కోసం కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఈ విషయంలో పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. భద్రతా పరమైన అంశాల్లో మరియు నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కాలనిలలో ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా వంటి అంశాలపై ఎవరైనా సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. ఎవరైనా ప్రజా జీవనానికి భంగం కలిగించిన, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని డిఎస్పీ హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పట్టణ సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లు నాగరాజు, గణేష్, రంజిత్, ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల గొంతుక గెలిచింది.. ప్రజాస్వామ్యం నిలిచింది



ధర్మవరం, జూలై 25; కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థి, ప్రజా ఉద్యమ విజయానికి నిదర్శనమని ఎస్ఎఫ్ఐ, యూటీఎఫ్, జనవిజ్ఞాన వేదిక, ఎన్ఎస్‌యూఐ, ఏఐఎస్‌యూ, కాంగ్రెస్ నాయకులు అన్నారు. ధర్మవరం కళాజ్యోతి సర్కిల్ నుంచి కాలేజీ సర్కిల్ వరకు సంయుక్త ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల అభిప్రాయమే అంతిమ తీర్పు అని, అధికార అహంకారం ఎంత పెద్దదైనా ప్రజా ఉద్యమాల ముందు తలవంచక తప్పదన్నారు. నీట్ పేపర్ లీకేజీ వంటి ఘటనలతో విద్యావ్యవస్థ దెబ్బతింటోందని, విద్యను కార్పొరేట్ ప్రయోజనాలకు తాకట్టు పెట్టే విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తు, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆదిశేషు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు రావు సురేష్, ఏఐఎస్‌యూ జిల్లా కార్యదర్శి కనుమ దామోదర్, కాంగ్రెస్ నాయకులు తుంపర్తి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ల వద్ద ధర్నాను జయప్రదం చేయాలి





ధర్మవరం, జూలై25 జూలై 30, 31 తేదీల్లో కలెక్టరేట్ల వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అయూబ్ ఖాన్ పిలుపునిచ్చారు. సీఐటీయూ ఆధ్వర్యంలో పట్టణంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలపై ప్రచారం నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్, సామాజిక భద్రత కల్పించాలని, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్. వెంకటేష్, జె.వి. రమణ, ఎస్. రఫీ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ జైల్లో ఖైదీల సమస్యలపై ఆరా, పరిశుభ్రతపై ఆదేశాలు

సబ్‌జైలును సందర్శనలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి షాలిని షాకెల్లి.



అరుణప్రభ 25 జూలై మహబూబాబాద్ అర్బన్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి షాలిని షాకెల్లి శనివారం సబ్‌జైలును సందర్శించారు. జైలులోని అన్ని బ్యారక్‌లను స్వయంగా పరిశీలించిన, న్యాయమూర్తి అక్కడి విచారణ లో ఉన్నటువంటి నిందితులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను, క్షేమసమాచారాలను అడిగి తెలుసుకున్నారు.?బెయిల్ మంజూరైనా విడుదల కాని విచారణ ఖైదీల మరియు కొత్తగా వచ్చిన ఖైదీల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే బెయిల్ ఉత్తర్వులు వచ్చినప్పటికీ, ష్యూరిటీలు సమర్పించలేక జైలులోనే ఉండిపోయిన విచారణ ఖైదీలను ఉద్దేశించి సరిపడా ష్యూరిటీలు సమర్పించలేకపోతున్న వారు, తదుపరి కోర్టు విచారణ రోజున సంబంధిత న్యాయమూర్తిని ష్యూరిటీల మొత్తాన్ని లేదా నిబంధనలను సడలించాలని అభ్యర్థించవచ్చునన్నారు. అవసరమైన వారికి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు, జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందని,ఈ నేపథ్యంలో జైలు ప్రాంగణాన్ని, ముఖ్యంగా వంటగది మరియు శౌచాలయాలను పరిశుభ్రంగా ఉంచాలని జైలు సూపరింటెండెంట్‌ను ఆదేశించారు.తాగునీటిని శుద్ధి చేసి ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జైల్ సూపరింటెండెంట్ మల్లెల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆపదలో అండగా ఆత్మీయ పరామర్శతో ధైర్యం నింపిన కాంగ్రెస్ నాయకులు



అరుణ ప్రభ పాలకుర్తి జూలై 24 పాలకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏ ఏం సి డైరెక్టర్ బానోత్ రమేష్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హరిత హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ ,పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గీరగాని కుమారస్వామి , జనగామ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు జలగం కుమార్ హాస్పిటల్‌కు వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బానోత్ రమేష్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, ఎలాంటి ఆందోళన చెందవద్దని, త్వరగా కోలుకుని ప్రజాసేవలో మళ్లీ చురుకుగా పాల్గొనాలని మనోధైర్యాన్ని కల్పించారు.కష్టకాలంలో తోడుగా నిలబడటమే నిజమైన నాయకత్వానికి నిదర్శనం.ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములవుతూ, ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ నాయకుల ఈ ఆత్మీయ పరామర్శ అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచింది. రమేష్ తొందర కోలుకోవాలని అన్నారు

## నేటి యువత చేతిలోనే దేశ భవిష్యత్తు -

సోషల్ మీడియాకు దూరంగా ఉంటేనే బంగారు భవిష్యత్తు సాధ్యం

వ్యసనాలకు బానిస అయితే లక్ష్యానికి చెరువు కారు

పదునైన ప్రసంగంతో విద్యార్థుల్లో చైతన్యం నింపిన డీఎస్పీ తిరుపతి రావు



అరుణప్రభ 25 జూలై మహబూబాబాద్ అర్బన్ యువత తలుచుకుంటే అసాధ్యమైనది ఏది లేదని వారి భవిష్యత్ వారి చేతుల్లోనే ఉందని డి ఎస్ పి తిరుపతి రావు అన్నారు మహబూబాబాద్ జిల్లా ఇర్సూలపురం ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో సరదాగా ముచ్చటించారు ఈ సమావేశంలో డి.ఎస్.పి విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి యువత గంజాయి, డ్రగ్స్ ఇతరత్ర చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉండాలని తెలియజేశారు సోషల్ మీడియా పై దృష్టి సారించి యువత వారి విలువైన సమయాన్ని కోల్పోతున్నారని అభివర్ణించారుఇంస్టాగ్రామ్ , ఫేస్బుక్ పట్ల అప్రమత్తంగా ఉండి తెలియని ఓటీపీ లు లింక్స్ క్లిక్ చేయడం ద్వారా సైబర్ క్రైమ్ బారిన పడొద్దు అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సి ఐ రవీందర్ ,ఎస్ ఐ ప్రశాంత్ బాబు,ప్రిన్సిపాల్ శోభన్, సర్పంచ్ ఎట్టి సరోజన, ఉపసర్పంచ్ రాకేష్ వార్డెన్ నర్సింగ్ రావు, వివేకానంద మరియు ఆశ్రమ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గొల్లపల్లిలో బోర్వేల్ రీచార్జ్ పనులకు భూమిపూజ.




ఎల్లారెడ్డిపేట అరుణప్రభ న్యూస్.ఎల్లారెడ్డి పేట మండలం రాచర్ల గొల్లపల్లిలోజి రామ్ జి పథకంలో భాగంగా జలసిరి కార్యక్రమం ద్వారా చేపట్టిన బోర్వెల్ రీఛార్జ్ నిర్మాణాలకు గ్రామ సర్పంచ్ కొండ రమేష్



గౌడ్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామవార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ,బిల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ అందే చంద్రం ,గ్రామ పంచాయతీ సిబ్బంది బాలయ్య గౌడ్ వాటర్ మెన్ నర్సయ్య, ఆశా కార్యకర్త, గ్రామానికి చెందిన పలువురు యువకులు ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బొప్పాపూర్ శివ పరాశక్తి పీఠంలో తొలి ఏకాదశి వేడుకలు.

### శివయ్య విగ్రహానికి,శివలింగానికి అభిషేకాలు,హారతులు.





ఎల్లారెడ్డి పేట స్.శివాయ విష్ణు రూపాయ, విష్ణవే శివ శక్తి స్వరూపాయ అన్న పురాణ సూక్తి ప్రకారం శివకేశవుల రూపాలు వేరయినా శివుడు కేశవుడు ఒక్కరే అన్నది నిజం.కొందరు భక్తులు తమ పూర్వీకుల సంప్రదాయం ప్రకారం విష్ణువును పూజిస్తే మరికొందరు శివుడిని ఆరాధిస్తుంటారు. వారి వారి నమ్మకాల ప్రకారం ఎవరు ఎవరిని పూజించినా,ఆరాధించినా వారి పూజలు శివకేశవులు ఇద్దరికీ అందుతాయని వేద పండితులు ,బ్రాహ్మణోత్త ములు భక్తులకు విశ దీకరిస్తుంటారు.అలాంటి శివ కేశవులకు కొలిచే భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుంది ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ లోని శివ పరాశక్తి పీఠం.శనివారం ఆషాఢ మాస తొలి ఏకాదశి పర్వ దినం సందర్భంగా పీఠంలో పీఠాది పతి మనోహర్ రాజు గురూజీ శివుడి నిజరూప విగ్రహానికి,శివ లింగానికి గంగా జలం, గంధం, భస్మం ,పసుపు కుంకుమల మిళితం అయిన సుగంధ ద్రవ్యాలతో విశేష అభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సప్త హారతులతో హారతి నీ సమర్పించారు.

## నియోజకవర్గం లో రెవెన్యూ , పోలీసు పనితీరు మెరుగుపడాలి . గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్



గూడూరు - ):గూడూరునియోజకవర్గంలో రెవెన్యూ, పోలీసు శాఖ పనితీరు కొంత ఇబ్బందికరంగా ఉందని దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా గూడూరునియోజకవర్గానికి బి గ్రేడ్ వచ్చిందని అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చి నియోజకవర్గానికి ఏ గ్రేడ్ గుర్తింపు తీసుకురావాలని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే సునీల్ కుమార్ వెల్లడించారు .గూడూరు పట్టణంలోనీ నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లానింగ్ యూనిట్ కార్యాలయంలో ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్, ఆర్టీవో అరుణ కుమారి నియోజకవర్గంలోని అన్ని మండలాల పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా పెండింగులో ఉన్న సమస్యలు పూర్తయిన పనులు వాటిపై చర్చించారు. ఎమ్మెల్యే అధికారులకు పలు సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో కొన్ని శాఖల అధికారుల పనితీరు బాగాలేదని దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గానికి ర్యాంకు తగ్గుతూ వస్తుందని అన్నారు అధికారులు సక్రమంగా పనిచేసే ప్రజా సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి అప్పుడే మంచి పేరు వస్తుందని అన్నారు ప్రధానంగా రెవిన్యూ ,పోలీసు శాఖలో అనేక ఫిర్యాదులు వస్తున్నాయని అధికారులు తమ సమస్యలపై కార్యాలయానికి వచ్చే ప్రజలను పలుమార్లు తిప్పుకోకుండా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు అధికారులు కలిసి బాగా పనిచేసి నియోజకవర్గానికి మంచి గుర్తింపు తీసుకురావాలని అన్నారు .ఈ సమావేశంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వ్యాస రచన, చిత్ర లేఖనం పోటీలు



గూడూరు ):కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు గూడూరు పురపాలక సంఘం వారి ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్ హౌసింగ్ ఫర్ అల్ పథకంలో భాగంగా ఏపీ టిడ్కో ద్వారా గూడూరు గాంధీ నగర్ లో నిర్మితమైన టిడ్కో గృహ సముదాయాలలోని లబ్ధిదారులకు మరియు వారి పిల్లలకు భారత 80 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్ హౌసింగ్ --పేదలందరికీ ఇల్లు" అనే అంశం మీద వ్యాచ రచన పోటీలు , జాతీయ భవనాలు గీయడం" పై చిత్రలేఖనం పోటీలు, "మన ఇల్లు --పరిసరాలు శుభ్రత" మీద స్లోగన్స్ వ్రాయడం మీద పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో లబ్ధిదారులు, వారి పిల్లలు సుమారుగా 70 మంది చురుకుగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఒక్కొక్క పోటీనుండి ప్రథమ,ద్వితీయ ,తృతీయ విజేతలుగా లబ్దిదారుల సహాయ సహకారం తో ఎంపిక చేయడం జరిగింది .పోటీలలో గెలుపొందిన విజేతలకు ఆగస్టు 15న జరిగే కార్యక్రమంలో బహుమతులు ప్రధానం చేయనున్నట్లు తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో టిడ్కో సి.యల్.సి.టి రమణయ్య, సతీష్ కుమార్ ,మునిసిపల్ సిబ్బంది , టిడ్కో గృహ లబ్దిదారులు పాల్గొన్నారు.

## కుల వివక్షత లేని సమాజ మే ధ్యేయం . కె.వి. పి.ఎస్ ప్రాంతీయ కార్యదర్శి ఎంబేటి చంద్రయ్య



గూడూరు - (అరుణ ప్రభ న్యూస్ ):కుల వివక్షత లేని సమాజమే ధ్యేయం అని కె .వి.పి.ఎస్ ప్రాంతీయ కార్యదర్శి ఎంబేటి చంద్రయ్య పేర్కొన్నారు. శనివారంసామాజిక శంఖారావంలో భాగంగా గూడూరు మండలపరిధిలోని కొండ గుంట గ్రామంలో అధ్యయన యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా స్మశానానికి దారి లేదని తెలిపారన్నారు..ఈ స్మశానానికి పహరి గోడ కట్టించాలి, మంచినీటి బోరేపించాలి ఒక రూము కూడా అవసరం అని తెలిపినారన్నారు. అదేవిధంగా కొంత మందికి పక్కా ఇల్లు లేవని ప్రభుత్వం ఇంటి స్థలం , ఇల్లును మంజూరు చేయాలన్నారు.ఇకనైనా ప్రభుత్వం సమస్యలను పరిష్కరించాలన్నారు.ఈ. కె.వి.పి.ఎస్ ప్రాంతీయ అధ్యక్షులు అడపాల ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బల్లోలు నారాయణ ,రమణయ్య, సుమతి , లక్ష్మమ్మ,అనూష, మస్తానమ్మ, గ్రామస్థులు , తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏకలవ్య జయంతి వేడుకలు



ధర్మవరం, జూలై 25;న్యూస్): పట్టణంలోని ఎస్జీ హోమ్‌లో వైపీపీఎస్, ఎన్‌టీఎఫ్ ఆధ్వర్యంలో ఏకలవ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏకలవ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైపీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుజ్జల సురేష్ మాట్లాడుతూ ఏకలవ్య జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, గతంలో ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. ఎన్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కోమెరి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎరుకల పిల్లలను బాగా చదివించి, హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఎస్టీలకు షూరిటీ లేని రుణాలు అందించాలని సాకే అశోక్ కోరారు. కార్యక్రమంలో నాగేంద్ర, వెంకటస్వామి, రాఘవేంద్ర, మధు, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కళాశాలలో పేరెంట్స్ మీట్



ధర్మవరం, జూలై 25; ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కంప్యూటర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో పేరెంట్స్--టీచర్స్ మీట్ నిర్వహించారు. కార్యక్రమంలో రెండో, మూడో సంవత్సరం విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొన్నారు. మూడో సంవత్సరం విద్యార్థుల ఇండస్ట్రియల్ ట్రైనింగ్, హాజరు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సీనియర్ అధ్యాపకుడు బాలాజోషి రూపొందించిన అటెండెన్స్ యాప్‌ను తల్లిదండ్రులకు పరిచయం చేసి, విద్యార్థుల హాజరు, మార్కులు, పరీక్ష ఫలితాలను తెలుసుకునే విధానాన్ని వివరించారు. 90 శాతానికి పైగా హాజరు, ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఓడీ బాలస్వామి, అధ్యాపకులు బాలాజోషి, అనూష, మధుకృష్ణ, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి ఉద్యమం ముందు ప్రభుత్వాలు తలవంచక తప్పదు




ధర్మవరం, జూలై 25;విద్యార్థులు, యువత సాగించిన పోరాటాల ఫలితంగానే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చిందని పీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు మంజుల నరేంద్ర అన్నారు. ధర్మవరం ఎస్సీ హాస్టల్‌లో విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ వంటి ఘటనలు విద్యావ్యవస్థను దెబ్బతీశాయని అన్నారు. విద్యారంగ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే వరకు ఉద్యమాలు కొనసాగిస్తామని తెలిపారు.

## పదవి శాశ్వతం కాదు... ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతే శాశ్వతం!

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా -- +వల్గ

పోరాటానికి ఒక కీలక విజయం

పతినిధి, ధర్మవరం.ఒక విద్యార్థి చేతిలో ఉన్న ప్లకార్డు...ఒక యువకుడి గొంతులో వినిపించిన నినాదం...ఒక తల్లి కళ్లలో కనిపించిన కన్నీరు...ఒక తండ్రి గుండెల్లో దాగిన ఆవేదన...ఇవన్నీ కలిసి చివరకు అధికారాన్ని ప్రశ్నించాయి."మా భవిష్యత్తుతో ఆటలు వద్దు... మా చదువులతో చెలగాటం వద్దు... మాకు న్యాయం కావాలి" అంటూ దేశవ్యాప్తంగా యువత కదిలింది. ఆ ఉద్యమం ఈరోజు ఒక కీలక మలుపు తిరిగింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు.ఇది కేవలం ఒక మంత్రి రాజీనామా కాదు.ప్రజాస్వామ్యంలో పదవులు శాశ్వతం కావని... ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిందేనని... యువతను తక్కువ అంచనా వేయలేమని చెప్పిన ఒక బలమైన సందేశం.యువతను బలహీనంగా భావించిన వారికి సమాధానం ఉద్యమం మొదట విద్యా వ్యవస్థలోని అవకతవకలు, పరీక్షలపై నమ్మకం కోల్పోతున్న విద్యార్థుల ఆందోళనల నుంచి బలపడింది. కానీ అది క్రమంగా జవాబుదారీతనం, పారదర్శకత, విద్యార్థుల భవిష్యత్తు, ప్రభుత్వ బాధ్యత వంటి పెద్ద ప్రశ్నలుగా మారింది.వాళ్ల చేతుల్లో ఆయుధాలు లేవు.వాళ్ల వెనుక పెద్ద రాజకీయ యంత్రాంగం లేదు.వాళ్ల దగ్గర ఉన్నది ఒక్కటే...న్యాయం కావాలనే పట్టుదల.ఎండను లెక్కచేయకుండా రోడ్లపై నిలబడ్డారు.లాఠీలను ఎదుర్కొన్నారు.కన్నీటి గ్యాస్‌ను భరించారు.అరెస్టులకు భయపడలేదు.నిరాహార దీక్షలకు దిగారు.కొంతమంది విద్యార్థులు, యువత తమ చదువులను పక్కనపెట్టి ఉద్యమంలో నిలబడ్డారు. కొందరు తీవ్ర మానసిక ఒత్తిడిని ఎదుర్కొన్నారు. పరీక్షల వివాదాల కారణంగా విద్యార్థుల ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉద్యమానికి మరింత విషాదాన్ని, ఆవేదనను తెచ్చాయి.వారి త్యాగాలను కేవలం ఒక రాజకీయ విజయంగా చూడటం అన్యాయం.ఒక రాజీనామా వెనుక వేల ప్రశ్నలుధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో ఒక అధ్యాయం ముగిసిందని అనుకోవడం సరికాదు.ఎందుకంటే విద్యార్థులు అడుగుతున్న ప్రశ్న ఒక్కటే కాదు.పరీక్షల నిర్వహణలో పారదర్శకత ఎక్కడ?పేపర్ లీక్ అయితే బాధ్యత ఎవరిది?ఒక విద్యార్థి సంవత్సరాల కష్టం విలువ ఎంత?ఒక పరీక్షా వ్యవస్థపై నమ్మకం పోతే దాన్ని తిరిగి ఎలా తీసుకురావాలి?విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వం ఎంత బాధ్యత వహించాలి?ఈ ప్రశ్నలకు సమాధానాలు రావాలి.అందుకే ఈరోజు రాజీనామాను ముగింపుగా కాకుండా బాధ్యతాయుతమైన మార్పుకు ప్రారంభంగా చూడాలి.ప్రజాస్వామ్యంలో పదవులు శాశ్వతం




కావుఅధికార కుర్చీ ఎంత పెద్దదైనా...అది ప్రజల కంటే పెద్దది కాదు.మంత్రి పదవి ఎంత శక్తివంతమైనదైనా...అది ప్రజల ప్రశ్నలకు అతీతం కాదు.ప్రజాస్వామ్యంలో అధికారం ప్రజల నుంచి వస్తుంది. అందుకే ప్రజల గొంతు వినిపించినప్పుడు అధికారంలో ఉన్నవారు దానికి సమాధానం చెప్పాల్సిందే.కుర్చీలు మారుతాయి.ప్రభుత్వాలు మారుతాయి.మంత్రులు మారుతారు.కానీ ప్రజాస్వామ్యంలో ప్రజల హక్కులు మాత్రం శాశ్వతం. చెప్పిన గొప్ప పాఠంఈ తరం యువత గురించి ఎన్నో మాటలు వినిపిస్తుంటాయి."వాళ్లకు ఓపిక లేదు...""వాళ్లు సోషల్ మీడియాలోనే ఉంటారు...""వాళ్లకు రాజకీయాలపై అవగాహన లేదు..."కానీ +వల్గ యువత ఒక విషయం నిరూపించింది.సోషల్ మీడియా చేతిలో ఉన్న యువత అవసరమైతే అదే చేతులతో ప్లకార్డులు కూడా పట్టుకోగలదు.ఆన్‌లైన్‌లో ప్రశ్నించే యువత అవసరమైతే రోడ్లపైకి వచ్చి కూడా ప్రశ్నించగలదు.భయపెట్టాలని ప్రయత్నిస్తే వెనక్కి తగ్గకుండా ప్రజాస్వామ్య హక్కు కోసం నిలబడగలదు.ఇది కేవలంగ విజయం కాదు.రేపటి భారతదేశం తమదేనని గుర్తుచేసిన యువత విజయం.

### వారి కన్నీళ్లను మర్చిపోవద్దు...

ఈ ఉద్యమంలో కనిపించిన ప్రతి ప్లకార్డు వెనుక ఒక కథ ఉంది.ఏళ్ల తరబడి చదివిన విద్యార్థి కథ ఉంది.కోచింగ్ కోసం తల్లిదండ్రులు పెట్టిన డబ్బు ఉంది.పొలంలో కష్టపడి పిల్లల చదువుకు డబ్బు పంపిన తండ్రి చెమట ఉంది.బంగారం తాకట్టు పెట్టి ఫీజు కట్టిన తల్లి త్యాగం ఉంది.ఆ విద్యార్థి పరీక్ష రాసేటప్పుడు తన చేతిలో కేవలం పెన్ను ఉండదు.తల్లిదండ్రుల ఆశలు ఉంటాయి.కుటుంబం భవిష్యత్తు ఉంటుంది.తన జీవితంపై కలలు ఉంటాయి.అలాంటి విద్యార్థి భవిష్యత్తుతో ఏ చిన్న అవకతవక కూడా ఆట కాదు.అది ఒక కుటుంబం గుండెల్లో పడే పిడుగు.అందుకే వీధుల్లోకి వచ్చిన యువతను కేవలం నిరసనకారులుగా చూడకూడదు.వాళ్లు తమ భవిష్యత్తు కోసం పోరాడిన పిల్లలు.

**ఈ విజయం వారికి అంకితం...ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తర్వాత సంబరాలు చేసుకుంటున్న యువతకు ఇది ఒక విజయ క్షణం కావచ్చు.కానీ నిజమైన విజయం ఎప్పుడు వస్తుంది?**

పరీక్షలపై నమ్మకం తిరిగి వచ్చినప్పుడు.పేపర్ లీకులకు శాశ్వత పరిష్కారం వచ్చినప్పుడు.విద్యార్థుల భవిష్యత్తుకు భద్రత కలిగినప్పుడు.తప్పు చేసినవారు ఎంత పెద్దవారైనా చట్టం ముందు బాధ్యత వహించినప్పుడు.ఒక పేద విద్యార్థి కూడా "నా కష్టం వృథా కాదు" అని నమ్మగలిగినప్పుడు.అప్పుడే ఈ పోరాటానికి సంపూర్ణ అర్థం వస్తుంది.యువత గొంతు... ప్రజాస్వామ్యానికి ఊపిరిఒక దేశ భవిష్యత్తు పార్లమెంట్ భవనాల్లో మాత్రమే తయారవదు.క్లాస్‌రూమ్‌లలో తయారవుతుంది.లైబ్రరీల్లో తయారవుతుంది.పరీక్షా కేంద్రాల్లో తయారవుతుంది .విద్యార్థుల కలల్లో తయారవుతుంది.ఆ కలలకు అన్యాయం జరిగితే ప్రశ్నించే హక్కు యువతకు ఉంది.ఆ ప్రశ్నలను వినడం ప్రభుత్వ




బాధ్యత.ఈరోజు చెప్పింది ఒక్కటే---"మా భవిష్యత్తు గురించి నిర్ణయాలు తీసుకునే ముందు మా గొంతు వినండి."ఆ గొంతు బలహీనమైనది కాదు.అది కోట్లాది యువత గొంతు.అది రేపటి భారతదేశం గొంతు.చివరికి...ఈరోజు ఒక మంత్రి రాజీనామా చేశారు.కానీ ఈరోజు గెలిచింది కేవలం ఒక ఉద్యమం కాదు.ప్రశ్నించే హక్కు గెలిచింది.జవాబుదారీతనం గెలిచింది.యువత పట్టుదల గెలిచింది.ప్రజాస్వామ్య స్ఫూర్తి గెలిచింది.రోడ్లపై నిలబడి కన్నీళ్లు పెట్టుకున్న ఆ విద్యార్థుల్ని...లాఠీల ముందు వెనక్కి తగ్గని ఆ యువతను...న్యాయం కోసం నిద్రాహారాలు మరిచిన ఆ తల్లిదండ్రులను...ఈ దేశం మర్చిపోకూడదు.ఎందుకంటే వారు మనకు ఒక గొప్ప నిజాన్ని గుర్తు చేశారు---"ప్రజాస్వామ్యంలో అధికారం శాశ్వతం కాదు...కానీ ప్రజల గొంతు శాశ్వతం."ఈరోజు కుర్చీ కదిలింది.రేపు వ్యవస్థ మారాలి.అదే పోరాటానికి నిజమైన గెలుపు.

## ఎస్ ఎం సి కమిటీ చైర్మన్ వెంకన్న బాబు ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ డే కార్యక్రమం జరిగింది .



ఏలూరు జిల్లా ,చింతలపూడి ,జులై 25 (ఏలూరు జిల్లా – చింతలపూడి నియోజకవర్గం చింతలపూడి లో ఉన్న డా. బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ విజయ్ అధ్యక్షతన, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ వెంకన్న బాబు ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ డే 4.శీ కార్యక్రమం జరిగింది. ఐటిడిపి చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్ మాట్లాడుతూ పేరెంట్ – టీచర్ మీటింగ్ కు కేవలం తల్లులే కాకుండా వారితో పాటు తండ్రులు కూడా హాజరై పిల్లల భవిష్యత్తు బాధ్యతను ఉమ్మడిగా తీసుకోవాలని, లిగురుకుల పాఠశాల అభివృద్ధికి, అదేవిధంగా చింతలపూడి నియోజకవర్గంలో ఉన్న పాఠశాలల అభివృద్ధికి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఎంతో కృషి చేస్తున్నారని ఆయన చేస్తున్న సేవలను అనీష్ కొనియాడారు. నియోజకవర్గ టిడిపి నాయకులు డా. మారుమూడి థామస్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధి లక్ష్యంగా వారి సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. అనంతరం 10 వ తరగతి లో ఫస్ట్, సెకండ్, థర్డ్ వచ్చిన విద్యార్థులకు సన్మానం చేసిన అనంతరం ఎంతో కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రుల కాళ్లకు విద్యార్థులతో పూలాభిషేకం చేసి ఆశీర్వాదం తీసుకునే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లిగురుకుల పాఠశాలకు మంచినీరు అందిస్తున్న దాత ఆంతోనీ ఫాదర్ రాయప్ప,చింతలపూడి సొసైటీ డైరెక్టర్ నందిపాము నాగేశ్వరరావు, మాజీ ఎంపిటిసి బాలా శ్రీను,వెంకి, విజయమాదిగ,ముత్తేశ్వర రావు, ఎస్ఎంసి కమిటీ సభ్యులు,అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కామవరపు కోట మండలం కళ్ళచెరువు గ్రామం నందు జిల్లా పరిషత్ హై స్కూల్ కి కంప్యూటర్ బహుకరణ చేసిన ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి



ఏలూరు జిల్లా ,కామవరపు కోట ,జులై 25 కామవరపుకోట మండలం కళ్ళచెరువు గ్రామం నందు జిల్లా పరిషత్ హై స్కూల్ కి కంప్యూటర్ బహుకరణ చేసిన ఎంపీపీ శ్రీమతి మేడవరపు విజయలక్ష్మి అశోక్ . నిన్న జరిగిన మెగా పిటిఎం కార్యక్రమానికి హాజరైన ఎంపీపీ శ్రీమతి మేడవరపు విజయలక్ష్మి ని స్కూల్



హెచ్ఎం మరియు సిబ్బంది కంప్యూటర్ కావాలని కోరగా వెంటనే స్పందించి సుమారు 68,000 రూ విలువగల కంప్యూటర్ కొనుగోలు చేసి వారి మనవడు దుష్యంత్ రాజశేఖర్ చేతుల మీదుగా స్కూల్ కి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నౌడు సత్తిబాబు, అప్పారావు స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెన్ డౌన్ సమ్మె తో రిజిస్ట్రేషన్లకు ఆటంకం లేదు పబ్లిక్ డేటా ఎంట్రీ ద్వారా కార్యాలయంలోనే దస్తవేజులు తయారీ సబ్ రిజిస్టర్ ఎస్ శ్రీనివాస్



మొగల్తూరు జులై 25 ప్రతినిధి దస్తవేజు లేఖర్లు చేపట్టిన పెన్ డౌన్ సమ్మె కారణంగా రిజిస్ట్రేషన్ చేయించుకునే ప్రజలు ఎలాంటి ఆందోళన చేయవలసిన అవసరం లేదని మొగల్తూరు సబ రిజిస్టర్ ఎస్ శ్రీనివాస్ స్పష్టం చేశారు శనివారం తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు మొగల్తూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అన్ని రిజిస్ట్రేషన్ కార్యకలాపాలు యధావిధిగా కొనసాగుతాయని తెలిపారు ఇక పై రిజిస్ట్రేషన్ కోసం వచ్చే కక్షిదారులు నేరుగా సబ రిజిస్టర్ కార్యాలయాన్ని సంప్రదిస్తే పబ్లిక్ డేటా ఎంట్రీ ద్వారా కార్యాలయంలోనే దస్తవేదులు సిద్ధం చేసి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేస్తామని చెప్పారు రిజిస్ట్రేషన్ లకు సంబంధించిన స్టాంపు డ్యూటీ చెల్లింపులు పత్రాలు పరిశీలన రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయడం దస్తవేజులు వెంటనే అందజేయడం మేరకు కార్యాలయం సిబ్బంది అన్ని విధాల సహకరిస్తామని తెలిపారు రిజిస్ట్రేషన్ చేయించుకుని వారు అవసరమైన లింకు దస్తవేజులు ఆన్లైన్ అడంగల్ ఆర్ఓ ఆర్ – 1 బి ఆధార్ కార్డులు ఇద్దరు సాక్షులతో పాటు సంబంధిత రుసువు చెల్లించి నేరుగా కార్యాలయానికి రావాలని సూచించారు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఎవరైనా ఆటంకం కలిగించిన లేదా లేఖర్లు అడ్డుపడ్డ వెంటనే పోలీసులను సంప్రదించాలని సబ్ రిజిస్టర్ ఎస్ శ్రీనివాస్ తెలిపారు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు

## కేపీ పాలెం జడ్పీ ఉన్నంత పాఠశాలలో ఘనంగా మేఘ సిటిఎం - 4 .0 తల్లితండ్రులు పూర్వ విద్యార్థులు దాతలతో ఉపాధ్యాయులు ముఖాముఖి



మొగల్తూరు జూన్ 25 ప్రతినిధి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న మెగాపి టి ఎం – 4 .0 కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు పూర్వ విద్యార్థులు దాతలు పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా విద్యార్థులు విద్య పురోగతి క్రమశిక్షణ హాజరు అభ్యాస ఫలితాలు పాఠశాల అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు ప్రధానోపాధ్యాయురాలు పితాని ఇందిర మాట్లాడుతూ 1964 దాతలు గోపి సోమయ్య గంగా భాయ మ్మ అందించిన స్థలంలో ప్రారంభమైన పాఠశాల ప్రస్తుతం ఆరవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యను అందిస్తున్న గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్న ఆదర్శ విద్యా సంస్థగా నిలిచిందన్నారు నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ సమక్షంలో పాఠశాల ఎల్ఈ ఏ పి స్కూలు ప్రకటించడం గర్వకారణం మని పేర్కొన్నారు దాతలు సహకారంతో ఆధునిక సైన్స్ ల్యాబ్ కంప్యూటర్ ల్యాబ్ కోసం ల్యాబ్ టాప్ లు శుద్ధిచేసిన తాగునీటి కేంద్రం ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు విద్యార్థుల సామాగ్రాభివృద్ధికి డిజిటల్ విద్య కంప్యూటర్ శిక్షణ సైన్స్ ప్రయోగాలు క్రీడాలు సంస్కృతిక కార్యక్రమాలు కెరీర్ మార్గదర్శకత్వానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు మేగ పి టి ఎం ..4.0 సందర్భంగా ప్రతి భ కనబరిచిన విద్యార్థులు అభినందించి తల్లిదండ్రులతో వ్యక్తిగతంగా సమావేశమై వారు సూచనలు స్వీకరించారు ప్రభుత్వ పాఠశాల మనందరి పాఠశాలల అనే భావంతో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే తమ లక్షణమని ప్రధాన ఉపాధ్యాయురాలు పితాని ఇందిరా తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎస్.ఎ 0 సి చైర్మన్ బొక్క ప్రసాద్ ఇంద్ర మాజీ సర్పంచ్ కదలి కృష్ణమోహన్ ఎంపీటీసీ అందే దొరబాబు బెల్లంకొండ నాని సత్యనేని త్రిమూర్తులు వాటాల సత్యనారాయణ చింతపల్లి కృష్ణమోహన్ కేపీ మంగతాయారు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## అసంపూర్తిగా మిగిలిపోయిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 22 లక్షల నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే మట్టిపాటి వెంకట్రాజ





గోపాలపురం నియోజవర్గం ప్రతినిధి జులై 25 (ద్వారకా తిరుమల మండలం రాళ్ల కుంట గ్రామంలో గత పాలకుల యొక్క నిర్లక్ష్యానికి గురై, అసంపూర్తిగా మిగిలిపోయిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, భవనానికి గోపాలపురం నియోజకవర్గం శాసనసభ్యులు ప్రత్యేక కృషితో 22లక్షలునిధులు మంజూరు చేయించి, తిరిగి పనులు ప్రారంభించడం జరిగింది, గోపాలపురం నియోజకవర్గంప్రజలకు సేవ చేయడానికి వచ్చినప్రజా సేవకుడు , ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు వారికి రాళ్లకుంట గ్రామ ప్రజలందరూ, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ఆదేశాలతోత్వరిత గతిన ఈ భవనిర్మాణం, పూర్తిచేసి గ్రామపంచాయతీ ప్రజలకు, వైద్య సేవలు అందించడానికి అనుక్షణం పనిచేస్తున్నామని, గ్రామ కూటమి నాయకులు తెలియజేశారు



## చిరుత దాడిలో గొర్రెల మృతి.. బాధిత రైతులను పరామర్శించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు




కళ్యాణదుర్గం పతినిధి బి గోవిందు జులై 25డాక్టర్ తలారి రంగయ్య ఆదేశాల మేరకు, కళ్యాణదుర్గం రూరల్ కన్వీనర్ గోళ్ళ సూరి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పరిధిలోని బోయలపల్లి గ్రామంలో చిరుతపులి దాడిలో నష్టపోయిన రైతు చాకలి కిష్టప్పను పరామర్శించారు.ఇటీవల చిరుతపులి దాడిలో పలు గొర్రెలు మృతి చెందగా, మరికొన్ని తీవ్రంగా గాయపడటంతో బాధిత రైతు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని ఓదార్చి, జరిగిన నష్టంపై విచారం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బాధిత రైతుకు ప్రభుత్వం నుంచి తగిన నష్టపరిహారం అందేలా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని తెలిపారు. అలాగే అటవీ శాఖ అధికారులు వెంటనే స్పందించి చిరుత సంచారాన్ని నియంత్రించే చర్యలు చేపట్టి, గ్రామ ప్రజలు మరియు పశువుల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కార్యదర్శి గొల్ల రామాంజినేయులు, వికలాంగుల విభాగం అధ్యక్షులు పాతలింగప్ప, వైస్ కన్వీనర్ కురుబ మల్లికార్జున, ఐ టి మండల అధ్యక్షులు కె.గంగాధర్ వైఎస్సార్ సీనియర్ నాయకులు బోయలపల్లి మల్లన్న, బొజ్జన్న, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓ వాన దేవుడా.కరుణించి కపాడు!.కంబదూరు మండలంలో భక్తిశ్రద్ధలతో తిమ్మాపురం, కర్తనపర్తి గ్రామాలలో భజనపరుల తో సాగిన వరుణ యాత్ర



గోవిందు జులై 25కంబదూరు,వర్షాభావ పరిస్థితులు నెలకొన్న తరుణంలో ప్రకృతిని, వరుణ దేవుడిని ప్రసన్నం చేసుకునేందుకు అనంతపురం జిల్లా కంబదూరు మండలంలో గ్రామీణులు వినూత్నంగా ముందుకు కదిలారు.ఓ వాన దేవుడా వర్షించి, సమృద్ధిగా పంటలు పండించవా" అంటూ కంబదూరు మండలంలోని తిమ్మాపురం, కర్తనపర్తి గ్రామ భజనపరులు శనివారం చేపట్టిన భజన యాత్ర ఆధ్యాత్మిక శోభతో పాటు గ్రామస్తుల్లో కొత్త ఆశలను చిగురింపజేసింది. ఆధ్యాత్మిక వాతావరణంలో సాగిన యాత్ర మార్గం తిమ్మాపురం గ్రామంలోని చారిత్రాత్మక రామాలయం నుండి ప్రారంభమైన ఈ భజన యాత్ర ఉత్సాహంగా సాగింది. డప్పు చప్పుళ్లు, మంజీరాల ధ్వనులు, శివనామస్మరణలు మరియు వరుణ దేవుడిని కీర్తించే భజనలతో గ్రామమంతా మార్మోగింది.ఈ భజన యాత్ర తిమ్మాపురం రామాలయం నుంచి బయలుదేరి కింది గ్రామాల మీదుగా సాగి చివరికి రామప్ప కొండకు చేరుకుంది:తిమ్మాపురం (రామాలయం) జెక్కిరెడ్డిపల్లి_కొత్తపల్లి కంబదూరు కోటగుడ్డంజెల్లిపల్లిమందకుర్లపల్లిఅండేపల్లిముగింపు : రామప్ప కొండ రైతుల ఆవేదన.. వరుణుడిపై భక్తికాలం కాని కాలంలో వర్షాలు లేక, వేసిన పంటలు ఎండిపోతున్న తరుణంలో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పశువులకు తాగునీరు, గడ్డి దొరకని దుస్థితిలో అన్నదాతలు భగవంతుడిని శరణు వేడడమే ఏకైక మార్గంగా భావించారు. ఈ నేపథ్యంలో తిమ్మాపురం గ్రామ భజనపరులు చొరవ తీసుకొని చేపట్టిన ఈ యాత్రకు దారి పొడవునా గ్రామీణ ప్రజలు ఘన స్వాగతం పలికారు.ప్రతి గ్రామంలోనూ మహిళలు హారతులు పట్టి, కొబ్బరికాయలు కొట్టి భజన బృందానికి మద్దతు తెలిపారు. వరుణ దేవుడు కరుణించి భారీ వర్షాలు కురిపిస్తేనే చెరువులు, కుంటలు నిండి, భూగర్భ జలాలు పెరుగుతాయని, తద్వారా తమ కష్టాలు తీరుతాయని రైతులు కన్నీటి పర్యంతమవుతూ వేడుకున్నారు. రామప్ప కొండపై ముగింపు అన్ని గ్రామాల మీదుగా సాగిన ఈ భజన యాత్ర చివరికి రామప్ప కొండ వద్దకు చేరుకుంది. అక్కడ కొలువై ఉన్న దైవ సన్నిధిలో భజనపరులు ప్రత్యేక పూజలు నిర్వహించి, సమృద్ధిగా వర్షాలు కురిపించాలని, పాడిపంటలతో ప్రాంతం కళకళలాడేలా చూడాలని వేడుకున్నారు. తరతరాలుగా వస్తున్న ఈ గ్రామీణ సంప్రదాయం నేటికీ చెక్కుచెదరలేదని చాటిచెప్పేలా ఈ యాత్ర విజయవంతంగా ముగిసింది.

## ప్రభుత్వ నిధులతో నిర్మించిన (ఎస్ డబ్ల్యూ పి సి) కేంద్రం.. ప్రజలకు ఉపయోగం ఎక్కడ?

)ప్రభుత్వ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో ఘన వ్యర్థాల నిర్వహణ (ఘన వ్యర్థాల శుద్ధి కేంద్రం) కోసం నిర్మించిన కౌతాళంలో గ్రామ 9,80579 రూ , లక్షలతో నిర్మించిన నిర్మాణం లో నిరుపయోగంగా మారుతున్నాయి. లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనాలు ప్రస్తుతం నిర్వహణ లేక వెలవెలబోతున్నాయి.కౌతాళం గ్రామం లోని ఈ ఎస్ డబ్ల్యూ పి సి కేంద్రంలో చెత్త వేరు చేసే ప్రక్రియ, వ్యర్థాల శుద్ధి, కంపోస్ట్ తయారీ వంటి పనులు జరగకపోవడంతో భవనం ఉపయోగం లేకుండా పోయిందని ఆవరణలో కలుపు మొక్కలు పెరిగిపోవడం, గేట్లు తెరిచి ఉండడం, ఎలాంటి సిబ్బంది కనిపించకపోవడం నిర్వహణ లోపాలను స్పష్టంగా కనిపిస్తున్నాయిగ్రామాల్లో ఇంటింటి నుంచి చెత్త సేకరిస్తున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ, చివరకు ఆ చెత్తను ఈ కేంద్రాల్లో శాస్త్రీయంగా నిర్వహిస్తున్నారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రజల డబ్బుతో నిర్మించిన మౌలిక సదుపాయాలు ఉపయోగంలో లేకపోతే ప్రభుత్వ నిధులు వృథా అయినట్లేనని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి, (ఎస్ డబ్ల్యూ పి సి) కేంద్రాలను పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఇంటింటికీ వెళ్లి అభివృద్ధిని వివరిద్దాం టీడీపీ శ్రేణులకు పరిటాల శ్రీరామ్ పిలుపు



**ధర్మవరం, జూలై 25; (అరుణ ప్రభ న్యూస్): ఈనెల 27 నుంచి చేపట్టనున్న ఇంటింటా ప్రచార కార్యక్రమంలో కార్యకర్తల నుంచి నాయకుల వరకు ప్రతి ఒక్కరూ**



పాల్గొనాలని ధర్మవరం టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. ధర్మవరం, ఎర్రగుంట లోని పార్టీ కార్యాలయంలో అబ్జర్వర్ సోమిశెట్టి వెంకటేశ్వర్లుతో కలిసి ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గడపకు వెళ్లి వివరించాలని, ఒక్కో ఇంటి వద్ద కనీసం ఐదు నిమిషాలు గడపాలని సూచించారు. తల్లికి వందనం ద్వారా 67 లక్షల మందికి పైగా విద్యార్థులకు రూ.10,120 కోట్లు అందించామని తెలిపారు.

**రూ.3.80 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

తాడిమర్రి మండలానికి చెందిన నలుగురికి, ముదిగుబ్బ మండలానికి చెందిన ఇద్దరికి మొత్తం రూ.3.80 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను శ్రీరామ్ పంపిణీ చేశారు. రెండేళ్లలో ధర్మవరం నియోజకవర్గంలో 421 మందికి రూ.2.70 కోట్ల సీఎంఆర్ఎఫ్ సాయం అందించినట్లు తెలిపారు.

## ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జన్మదినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పుస్తక బ్యాగుల పంపిణీ

గేట్ కారేపల్లి యన్ఆర్ఐ గుడిపూడి తిరుమల రావు

ఖమ్మం జిల్లా, కారేపల్లి(సింగరేణి ) : , జులై 25 : వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గేట్ కారేపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కాంగ్రెస్ నాయకులు యన్ఆర్ఐ గుడిపూడి తిరుమల రావు ఆధ్వర్యంలో పుస్తక బ్యాగులను పంపిణీ చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారులకు అవసరమైన పుస్తక బ్యాగులను అందజేసి వారి భవిష్యత్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి కె.అనూష, గ్రామ సర్పంచ్ పూసం ఎల్లయ్య, ఉపసర్పంచ్ కందుల శ్రీనివాసరావు, వార్డు సభ్యులు జక్కుల కుమార్, ఓరికొర్ల వీరభద్రం, సామినేని తిరుపతిరావు, తాళ్లూరి అప్పారావు, చెరుకూరి రామారావు, మందా రామారావు, చెరుకూరి కృష్ణమూర్తి తదితరులు పాల్గొని విద్యార్థులకు పుస్తక బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా గుడిపూడి తిరుమల రావు మాట్లాడుతూ, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమం, విద్యా అభివృద్ధి, గ్రామీణ ప్రగతి, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్న ఆయనకు మరింత ఆయురారోగ్యాలు కలగాలని, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ వంటి సేవా కార్యక్రమాలతో ఎమ్మెల్యే జన్మదినాన్ని అర్థవంతంగా నిర్వహించడం అభినందనీయమని కార్యక్రమంలో పాల్గొన్న పలువురు అభిప్రాయపడ్డారు.

## ఉచిత టూర్ పేరుతో రూ. 22 లక్షల టోకరా హాలిడే మెంబర్‌షిప్ పేరుతో 15 మందికి మోసం

గచ్చిబౌలి పోలీసుల దర్యాప్తు ముమ్మరం

సైబరాబాద్ ఉచిత కూపన్లు, ఆకర్షణీయమైన బహుమతులు, విలాసవంతమైన టూర్ ప్యాకేజీల పేరుతో అమాయకులను వలలో వేసుకుని లక్షల రూపాయలు కాజేస్తున్న ముఠా గుట్టును గచ్చిబౌలి పోలీసులు రట్టు చేశారు. హాలిడే మెంబర్‌షిప్ పేరుతో తక్కువ ఖర్చులో దేశ, విదేశీ పర్యటనలు కల్పిస్తామని నమ్మించి పలువురి నుంచి భారీ మొత్తంలో డబ్బు వసూలు చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఇప్పటివరకు 15 మంది బాధితులు పోలీసులను ఆశ్రయించగా, వారి నుంచి రూ.22 లక్షలకు పైగా వసూలు చేసినట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. పోలీసుల వివరాల ప్రకారం న్యూఢిల్లీ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న 4ఆర్ సీజన్స్ హాలిడేస్ ప్రైవేట్ లిమిటెడ్, ది పసిఫిక్ హాలిడే వరల్డ్ సంస్థల పేరుతో రాజేష్ కుమార్, ముఖర్జీ రిలన్ అగర్, అల్ఫు యాదవ్, రామ్ సింగ్ రామ్ తదితరులు ఈ మోసానికి పాల్పడుతున్నట్లు గుర్తించారు. హైదరాబాద్‌లోని ప్రముఖ షాపింగ్ మాల్స్, కమర్షియల్ ప్రాంతాల్లో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి ఉచిత కూపన్లు, గిఫ్ట్ వోచర్లు, లక్కీ డ్రా బహుమతుల పేరుతో ప్రజలను ఆకర్షించేవారు. అనంతరం ఎంపికైనట్లు చెప్పి వారిని నగరంలోని ప్రముఖ స్టార్ హోటళ్లకు, ముఖ్యంగా రాడిసన్ హోటల్‌కు ఆహ్వానించి హాలిడే మెంబర్‌షిప్ పథకాలపై గంటల తరబడి ప్రజెంటేషన్లు ఇచ్చేవారు. రూ. లక్షా 25 వేలు చెల్లిస్తే ఐదేళ్లపాటు ప్రతి సంవత్సరం ఏడు రాత్రులు, ఎనిమిది రోజుల దేశీయ టూర్ సౌకర్యం కల్పిస్తామని, 10 ఏళ్ల మెంబర్‌షిప్ తీసుకుంటే దేశంతో పాటు విదేశీ పర్యటనలు కూడా ఏర్పాటు చేస్తామని నమ్మించేవారు. ప్రత్యేక డిస్కౌంట్లు, జీవితకాల ప్రయోజనాలు, కుటుంబ సభ్యులకు అదనపు సదుపాయాలు, ఆకర్షణీయమైన సర్టిఫికెట్లు చూపిస్తూ వినియోగదారులను ఒప్పించేవారు. సమావేశం ముగిసేలోపే నిర్ణయం తీసుకోవాలని ఒత్తిడి తెచ్చి, క్రెడిట్ కార్డులను స్వైప్ చేయించి పెద్ద మొత్తంలో నగదు వసూలు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో బాధితుల్లో ఒకరు ఈ నెల 24న గచ్చిబౌలి పోలీసులను ఆశ్రయించారు. ఈ నెల 16న గచ్చిబౌలిలోని రాడిసన్ హోటల్‌కు పిలిపించి పలు హామీలు ఇచ్చి తన నుంచి క్రెడిట్ కార్డు ద్వారా రూ.3.40 లక్షలు చెల్లించేలా చేశారని, డబ్బు చెల్లించిన తర్వాత ఒప్పందంలో పేర్కొన్న సేవలు అందించకపోగా సంస్థ ప్రతినిధులు సరైన స్పందన కూడా ఇవ్వలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో ఇదే తరహాలో మోసపోయిన మరో 14 మంది కూడా ముందుకు వచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. ఇప్పటివరకు నమోదైన ఫిర్యాదుల ఆధారంగా నిందితులు సుమారు రూ.22 లక్షలకు పైగా వసూలు చేసినట్లు గుర్తించినట్లు తెలిపారు. మరిన్ని బాధితులు ఉండే అవకాశముందని భావిస్తున్న పోలీసులు సంస్థ కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలు, నిర్వాహకుల పాత్రపై లోతుగా విచారణ చేపట్టారు. ఇలాంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ఏదైనా హాలిడే లేదా పెట్టుబడి పథకంలో చేరే ముందు సంస్థ విశ్వసనీయతను పూర్తిగా నిర్ధారించుకోవాలని, ఆకర్షణీయమైన ఆఫర్లకు వెంటనే ఆకర్షితులై డబ్బు చెల్లించవద్దని హెచ్చరించారు. ఒప్పంద పత్రాలను పూర్తిగా చదివిన తర్వాతే సంతకాలు చేయాలని, క్రెడిట్ కార్డులను స్వైప్ చేయాలని ఒత్తిడి చేసే వారిపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇలాంటి మోసాలకు గురైన వారు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో లేదా సైబర్ నేరాల విభాగాన్ని సంప్రదించి ఫిర్యాదు చేయాలని పోలీసులు కోరారు.

## వికలాంగుల న్యాయమైన హక్కులను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి.

వికలాంగు హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరిక శ్రీనివాసులు.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. వికలాంగుల న్యాయమైన హక్కులను ప్రభుత్వం అమలు చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు పెరిక శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చినటువంటి పెంచిన వికలాంగుల పెన్షన్స్ వెంటనే అందించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో వికలాంగుల జీవో ప్రకారం 5 శాతం రిజర్వేషన్స్ కల్పించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. బస్, ట్రైన్ పాస్ లను పునరుద్ధరించాలన్నారు. అంతేకాకుండా ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీ లు ప్రభుత్వాన్ని తమ వికలాంగుల హక్కుల గురించి, వాటి అమలు గురించి ప్రశ్నించకపోవడం బాధగా ఉందన్నారు. కేవలం ఓట్ల సమయంలో మా వికలాంగులకు ప్రాధాన్యతనిచ్చి ఇప్పుడు విస్మరించడం ఎంతవరకు న్యాయమని ఆవేదన

## అమీన్పూర్ పీజేఆర్ కాలనీ లో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్..

అర్హులైన ప్రతి ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొనాలని విజ్ఞప్తి..



పటాన్చెరు ప్రతినిధి:: అరుణ ప్రభ కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న ఎస్ఐఆర్ ( ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ) లో అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలు సమర్పించి పటాన్చెరు



అభివృద్ధిలో భాగస్వాములు కావాలని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ కాలనీలో చేపడుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను శనివారం ఉదయం ఆయన స్వయంగా పరిశీలించారు. అధికారులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. సాఫ్ట్ వేర్, ఫార్మా ఉద్యోగులు అధికంగా నివసించే గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్మెంట్లు, కాలనీలలోఎస్ఐఆర్ ప్రక్రియపై మరింత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. జులై 25 వ తేదీ వరకు 59 శాతం మాత్రమే నమోదు కావడం జరిగిందని.. మరో 20 శాతం వరకు పెంచేందుకు కృషి చేయాలని కోరారు. ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఓటు హక్కు అత్యంత కీలకమని.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కలిగి ఉండడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పై అవగాహన కల్పించడంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు, ప్రచార వాహనాలు, సోషల్ మీడియా ద్వారా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్ మహదేవ రెడ్డి, మరియు ప్రజా ప్రతినిధులు, కృష్ణ, ప్రమోద్ రెడ్డి, చంద్రశేఖర్, దాసు, జగదీష్, అధికారులు మనోహర్, నరసింహ, అమరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మాజీ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్.



అరుణ ప్రబ గ్రీన్ ల్యాండ్ ఎంక్లేవ్ లో 45 లక్షల వ్యయంతో కూడిన అభివృద్ధి పనులను కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. తాను ప్రజల సమస్యలపైనే పోరాడి అభివృద్ధి పనులు కొనసాగిస్తానని మైనంపల్లి హనుమంతరావు అండదండల తో అభివృద్ధిముందుకు కొనసాగిస్తున్నానని తెలియపరిచారు. కాలనీవాసులు పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, కుమార్, నేపాల్ రెడ్డి, సంతోష్, అంజయ్య, సంప్రీత్,రవీందర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, అబ్దుల్ నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, వెంకటేష్ గౌడ్, సర్వేష్ యాదవ్,శ్రీనివాస్ గౌడ్, దిలీప్, సురేందర్ రెడ్డి ,సందీప్ రెడ్డి,దేవేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి వేళ అల్వాల్ దేవాలయాల్లో భక్తుల రద్దీ

### ఉదయం నుంచే బారులు తీరిన భక్తులు

### బాలాజీ వెంకటేశ్వర, శివాలయం, పండరీనాథ ఆలయాల్లో ప్రత్యేక పూజలు

స్వామివారి దర్శనంతో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలుగుతాయనే విశ్వాసం



అల్వాల్, జూలై 25 అరుణ ప్రబ:శుభ శనివారంతో కూడిన తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని అల్వాల్‌లోని ప్రముఖ దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం వేకువజాము నుంచే భక్తులు బారులు తీరుతూ స్వామివారి దర్శనం కోసం ఆలయాలకు తరలివచ్చారు. అల్వాల్‌లోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం, శివాలయం, శ్రీ పండరీనాథ ఆలయం లలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణాలు గోవింద నామస్మరణ, భజనలు,



మంత్రోచ్చారణలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. తొలి ఏకాదశి రోజున స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుంటే కుటుంబంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఈ నేపథ్యంలో మహిళలు, వృద్ధులు, యువతతో పాటు చిన్నారులు కూడా పెద్ద సంఖ్యలో ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేయగా, దర్శనం సాఫీగా జరిగేలా వాలంటీర్లు, ఆలయ సిబ్బంది సేవలందించారు. తొలి ఏకాదశి సందర్భంగా అల్వాల్ ప్రాంతమంతా భక్తి పారవశ్యంతో కళకళలాడింది.

## టేశ్వర పెరుమాళ్ దేవస్థానంలో ప్రత్యేక పూజలం



అల్వాల్, జూలై 25 అరుణ ప్రబ:శుభ తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శివాజీనగర్‌లోని శ్రీ వెంకటేశ్వర పెరుమాళ్ దేవస్థానం లో ప్రత్యేక పూజలు, అర్చనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ వేడుకల్లో శ్రీ వెంకట్ రాజ్ చైర్మన్, శ్రీ వెంకటేశ్వర పెరుమాళ్ దేవస్థానం, ఆలయ పునరుద్ధరణ కమిటీ సభ్యులు దర్గా రవికుమార్, నాగేశ్, నాగేందర్, మాధవి, మాజీ ట్రస్టీ వి. నరేష్, అలాగే బదరి, వైష్ణవి సంతోష్, శేఖర్ పునరుద్ధరణ కమిటీ సభ్యుడు, ఆర్.డి. నాగేశ్ 150వ డివిజన్ అధ్యక్షుడు, స్వాతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందగా, ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణ, భజనలు, వేద మంత్రోచ్చారణలతో భక్తిమయ వాతావరణాన్ని సంతరించుకుంది. తొలి ఏకాదశి రోజున స్వామివారిని దర్శించుకోవడం ద్వారా సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తూ విశేష సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో తొలి ఏకాదశి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరిగాయి.

# ఆర్టీఐ కమిషన్ కేసు ముగియకముందే 'కేసు ముగిసింది' లేఖ..! ఎస్సీ--ఎస్టీ కమిషన్ పీఐఓపై పెనాల్టీ విధించాలని డిమాండ్







**కేసు నంబర్ 60540లో తుది ఉత్తర్వులు వెలువడకముందే అప్పీల్ ముగిసిందన్న సమాచారం.. సమాచార హక్కు చట్టం ప్రకారం విచారణ పూర్తి చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని దరఖాస్తుదారుడు, ఆసిఫాబాద్ జిల్లా ప్రజల విజ్ఞప్తి**

హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర జులై 25 హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్‌లో విచారణలో ఉన్న ఆర్టీఐ కేసు నంబర్ 60540 వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర సమాచార కమిషన్‌లో కేసు విచారణ కొనసాగుతుండగానే, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ--ఎస్టీ కమిషన్ కార్యాలయానికి చెందిన ప్రజా సమాచార అధికారి పిఐఓ నుంచి "మీ అప్పీల్ కేసు మూసివేయబడింది" అనే సమాచారం పంపబడినట్లు దరఖాస్తుదారుడు వెల్లడించారు. ఈ పరిణామంపై రాష్ట్ర సమాచార కమిషన్ చట్టపరంగా సమగ్ర విచారణ జరిపి, అవసరమైతే సంబంధిత అధికారులపై సమాచార హక్కు చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని దరఖాస్తుదారుడు, ఆసిఫాబాద్ జిల్లా ప్రజలు కోరుతున్నారు. దరఖాస్తుదారుడి వివరాల ప్రకారం, సమాచార హక్కు చట్టం--2005 కింద కోరిన సమాచారంపై అసంతృప్తితో సెక్షన్ 19(3) ప్రకారం రాష్ట్ర సమాచార కమిషన్‌ను ఆశ్రయించారు. అనంతరం కమిషన్ విచారణ చేపట్టి సంబంధిత అధికారులకు ఆదేశాల ప్రతులు పంపినట్లు తెలిపారు. అయితే కమిషన్ నుంచి తుది ఉత్తర్వులు వెలువడకముందే ఎస్సీ--ఎస్టీ కమిషన్ కార్యాలయం నుంచి "మీ అప్పీల్ కేసు మూసివేయబడింది" అని పేర్కొంటూ లేఖ అందిందని వివరించారు. ఈ నేపథ్యంలో, రాష్ట్ర సమాచార కమిషన్ తుది నిర్ణయం వెలువడకముందే కేసు ముగిసినట్లు సమాచారం ఎలా పంపబడిందనే అంశంపై స్పష్టత అవసరమని దరఖాస్తుదారుడు కోరుతున్నారు. కమిషన్ కేసు ఇంకా పెండింగ్‌లో ఉన్న సమయంలో అలాంటి సమాచారం పంపడం సమాచార హక్కు చట్టంలోని విధానాలకు అనుగుణంగా ఉందా అనే అంశాన్ని కమిషన్ పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీఐ చట్టం ప్రజలకు పారదర్శకత, జవాబుదారీతనం కల్పించేందుకు రూపొందించబడిందని, అందువల్ల కమిషన్ ఎదుట ఉన్న ప్రతి కేసు చట్టబద్ధమైన ప్రక్రియలోనే ముగియాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. కేసు నంబర్ 60540లో కమిషన్ పూర్తి విచారణ నిర్వహించి, రికార్డులు, అధికారుల సమాధానాలు, దాఖలైన పత్రాలు అన్నింటినీ పరిశీలించి తుది ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతున్నారు. దరఖాస్తుదారుడు, ఆసిఫాబాద్ జిల్లా ప్రజలు ఈ వ్యవహారంలో రాష్ట్ర సమాచార కమిషన్ తక్షణమే జోక్యం చేసుకుని వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. విచారణలో సమాచారం తప్పుడు, అసంపూర్ణంగా లేదా చట్టానికి విరుద్ధంగా అందించబడిందని కమిషన్ నిర్ధారిస్తే, సమాచార హక్కు చట్టంలోని సంబంధిత నిబంధనల ప్రకారం ప్రజా సమాచార అధికారి, అప్పీలేట్ అధికారిపై చట్టబద్ధమైన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే పెనాల్టీ విధించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీఐ చట్టం అమలుపై మరోసారి చర్చకు దారితీసింది. కమిషన్ విచారణ పూర్తికాకముందే కేసు ముగిసినట్లు సమాచారం పంపబడిన పరిస్థితిపై పూర్తి స్పష్టత ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.

కేసు నంబర్ 60540పై రాష్ట్ర సమాచార కమిషన్ తీసుకునే తదుపరి నిర్ణయం, సంబంధిత అధికారుల పాత్రపై చేసే పరిశీలన, చట్టబద్ధమైన చర్యలు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి. ప్రజల సమాచార హక్కును పరిరక్షించే దిశగా పారదర్శకమైన నిర్ణయం వెలువడాలని దరఖాస్తుదారుడితో పాటు ఆసిఫాబాద్ జిల్లా ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed UTTEJITA PRINTERS H.NO -801, BUDHAWAR PETA, KURNOOL, ANDHRA PRADESH - 518001. APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343,CELL:9494741301.